జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 | సంచిక 39 | హైదరాబాద్, నవంబరు 29 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# స్టార్టప్‌లో ప్రపంచాన్ని శాసిస్తున్న భారత్

**కరోనా ఇంకా పోలేదు.. జాగ్రత్తలు పాటించాలి**

**ప్రజలకు సేవ చేసేందుకే ప్రధానమంత్రి పదవి**

**'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ, నవంబరు 28: యువత ఎక్కువ సంఖ్యలో ఉన్న దేశానికి.. అద్భుతాలు సృష్టించగలిగే సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఇప్పుడు ఎవరి నోట విన్నా 'స్టార్టప్' అనే పదమే వినిపిస్తోందని, ప్రస్తుతం స్టార్టప్‌ల శకం నడుస్తోందని పేర్కొన్నారు. ఇందులో భారత్.. ప్రపంచంలోనే ముందుందని, దేశంలో 70కి పైగా స్టార్టప్‌లు రూ.7500 కోట్ల విలువను దాటాయని తెలిపారు. ఏటేటా ఈ రంగంలో పెట్టుబడులు పెరుగుతాయని, ఈ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. 2015 వరకు దేశంలో తొమ్మిది, పది యూనికార్న్‌లు మాత్రమే ఉండగా.. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధికంగా భారత్‌లో ఉన్నాయన్నారు. దేశంలోని యువత వల్లే కొవిడ్ సంక్షోభ సమయంలోనూ ఇవి విజయవంతం అయ్యాయన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. భారతీయ యువత తమ స్టార్టప్‌ల ద్వారా ప్రపంచ సమస్యల పరిష్కారంలోనూ పాలుపంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. బస్సుల ఉద్గారాల వల్ల వచ్చే కాలుష్యాన్ని 40 శాతం తగ్గించేలా తన స్టార్టప్ ద్వారా సొల్యూషన్‌ను కనుగొన్న ఓ యువకుడితో ప్రధాని మాట్లాడారు.

**నాది అధికారం కాదు..**

తాను అధికారంలో ఉన్నట్లు భావించడంలేదని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తాను కోరుకుంటానని, ప్రధాని పదవి కూడా అందుకేనని తెలిపారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో (మిగతా 2లో..)

# కేంద్రం తీరును ఎండగట్టండి

- ధాన్యం సేకరణలో అంతా అస్పష్ట విధానం
- సమగ్ర జాతీయ ధాన్య సేకరణ విధానం ఉండాలి
- పార్లమెంట్ వేదికగా నిలదీయండి
- టీఆర్ఎస్ ఎంపీలకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం
- రైతుల తరపున గళం విప్పుతామన్న టీఆర్ఎస్‌పీపీ
- కేంద్రం సమాధానం చెప్పాల్సిందే: నామా




హైదరాబాద్, నవంబరు 28 : ధాన్యం సేకరణ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న అయోమయ, అస్పష్ట విధానం ఇటు తెలంగాణ రైతాంగానికి అటు దేశ వ్యవసాయరంగానికి ఇబ్బందికరంగా మారిందని సీఎం కేసీఆర్ అభిప్రాయపడ్డారు. కేంద్రం తీరును ఎండగట్టాలని, పార్లమెంటు వేదికగా నిలదీయాలని టీఆర్ఎస్ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఆహార ధాన్యాల సేకరణలో జాతీయ సమగ్ర విధానాన్ని ఇప్పటికైనా ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయరంగం, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని, అందుకు పార్లమెంటు వేదికగా కేంద్రాన్ని నిలదీస్తామని పునరుద్ఘాటించారు. ఆదివారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ధాన్యం సేకరణలో స్పష్టత కోసం ఉభయ సభల్లో కేంద్రాన్ని నిలదీసేలా గళమెత్తాలని రాజ్యసభ, లోక్‌సభ సభ్యులకు ఈ సందర్భంగా సీఎం దిశానిర్దేశం చేశారు. 'వరిధాన్యం సాగు విస్తీర్ణం విషయంలో కేంద్రం పూటకో మాట మాట్లాడుతూ కిరికిరి పెడుతున్నది. రాష్ట్రం నుంచి 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉండగా, కేవలం 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని (40 లక్షల మెట్రిక్ (మిగతా 2లో..)

# మధుమేహం పేదవాడి శత్రువు

**ఖర్చుతో కూడుకున్న చికిత్స తప్పనిసరి**

**ప్రభుత్వాలు సబ్సిడీ అందించాలి**

**భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ**



న్యూఢిల్లీ, నవంబరు 28 : మధుమేహ వ్యాధి పేదవాడి శత్రువు అని భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. జీవితాంతం తోడుండే ఈ వ్యాధికి ఖర్చుతోకూడిన చికిత్స తప్పనిసరి అని.. రోగిపై ఆర్థిక భారాన్ని మోపే అతి ఖరీదైన వ్యాధి అని వ్యాఖ్యానించారు. ఇన్సులెన్స్, ఔషధాల ధరలు భరించలేని స్థాయిలో ఉంటాయని.. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ఈ మందులపై సబ్సిడీ అందించాల్సిన అవసరముందన్నారు. ఆదివారం ఆయన 'అహూజా బజాజ్ సింపోజియం ఆన్ డయాబెటిస్' సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన వైద్యఆరోగ్య వ్యవస్థపై భారం అధికంగా ఉంటోందని.. కొవిడ్ మహమ్మారి వల్ల ఆ భారం మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు మధుమేహం ధనికుల వ్యాధి అనే అపోహ ఉండేది. ఇప్పుడు అది అన్ని వర్గాలకూ పాకింది. ముఖ్యంగా (మిగతా 2లో..)

# త్రిపుర 'స్థానికం'లో బీజేపీ స్వీప్

**334 సీట్లలో 329 కైవసం**



అగర్తల/కోల్‌కతా, నవంబరు 28 : త్రిపుర స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఎంసీ, లెఫ్ట్ పార్టీలను అధికార బీజేపీ చిత్తు చిత్తు చేసింది. అగర్తల మునిసిపల్ కార్పొరేషన్, మరో 13 స్థానిక సంస్థల్లో స్వీప్ చేసింది. 334 సీట్లలో 329 సీట్లను గెలుచుకుంది. 51 మంది సభ్యులున్న అగర్తల మునిసిపల్ కార్పొరేషన్(ఏఎంసీ)లో బీజేపీ అన్ని సీట్లనూ గెలుచుకుంది. విపక్ష టీఎంసీ, సీపీఎంలు ఏఎంసీలో ఖాతాను తెరవలేకపోయాయి. ఏఎంసీతో పాటు పలు పట్టణ స్థానిక సంస్థల్లో విజయకేతనం ఎగరేసింది. ఖొవాయ్, బెలోనియా, కుమార్‌ఘాట్, ధర్మనగర్ మునిసిపల్ కౌన్సిళ్లలో అన్ని వార్డులను కైవసం చేసుకుంది. సబ్రూం, అమర్‌పూర్ నగర పంచాయతీల్లోనూ కాషాయ పార్టీ క్లీన్‌స్వీప్ చేసింది.

# వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో లోక్ జనశక్తి బలోపేతం: భీమారావు




హైదరాబాద్, నవంబరు 28 :వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో లోక్ జనశక్తి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు పిలుపునిచ్చారు. దివంగత మహానేత (మిగతా 2లో..)



# నృత్య దర్శకుడు శివ శంకర్ మాస్టర్ కన్నుమూత

హైదరాబాద్, నవంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ నృత్య దర్శకుడు, నటుడు శివ శంకర్ మాస్టర్ కన్నుమూశారు. ఇటీవల కరోనా బారిన పడిన ఆయన హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, విజయ్ శివ శంకర్, అజయ్ శివ శంకర్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. తెలుగు, తమిళ చిత్రాలు సహా 10 భాషల్లో 800లకు పైగా చిత్రాల కు ఆయన కొరియోగ్రఫీ చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినీ రంగంలో కొరియోగ్రాఫర్‌గా కొనసాగారు. మొదట సహాయ కుడిగా కెరీర్ ప్రారంభించిన ఆయన 'కురు వికూడు' చిత్రంతో నృత్య దర్శకుడిగా మారారు. నృత్య దర్శకుడిగానే కాకుండా నటుడిగా కూడా ప్రేక్షకులను మెప్పించారు.

# ప్రభుత్వం దిగిరాకుంటే ఢిల్లీలో దీక్ష: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్/కవాడిగూడ, నవంబరు 28 : రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సమస్య తాత్కాలికమైనది కాదని, అంబానీ, అదానీలకు రైతుల్ని శాశ్వతంగా కట్టుబానిసలుగా చేసే కుట్ర అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ సమస్యకు శాశ్వతం పరిష్కారం కావాలంటే ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. "వరి పంట వేయొద్దంటున్న ప్రభుత్వం.. ఏ పంట పండించాలో, ఆ పంటను ఏ ధరకు కొంటుందో చెప్పాలి కదా! అయినా వరి పంట వేయొద్దన్నోడు మనకు అవసరమా? మనం గద్దెనెక్కించిన కేసీఆర్‌ను మనమే గద్దె దించలేమా?" అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు సమస్యను తాను, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కలిసి పార్లమెంటులో లేవనెత్తుతామన్నారు. కేంద్రం దిగిరాకుంటే డిసెంబరు 9 నుంచి 13 లోపు జంతర్‌మంతర్ వద్ద వందలాది మంది రైతులతో దీక్ష చేపడతామని ప్రకటించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేయాలన్న డిమాండ్‌తో ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్‌లో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన కాంగ్రెస్ వరి దీక్ష.. ఆదివారం సాయంత్రం ముగిసింది. (మిగతా 2లో..)

Master Key TV
(Ambedkar TV Channels)

మీ నియోజకవర్గంలో టీవీ ఛానల్ కు మీరే ఓనర్ కావాలనుకుంటున్నారా?
ఐతే రండి మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆహ్వానిస్తుంది

పూలే అంబేడ్కర్ రాజ్యాధికారం సాధించాలంటే అంబేడ్కర్ భావజాలంతో పనిచేసే సోషల్ లీడర్స్ ( BC,SC,ST, అభ్యుదయ వాదులు,దళిత రత్నం)కు, నియోజకవర్గం ప్రజలతో మమేకమై ఎవరైతే అవినీతి, అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తారో.. అట్టి వారికి .... మాస్టర్ కి టీవీ (అంబేడ్కర్ TV ) ఛానల్ అవకాశం కల్పిస్తుంది

ఒక సం॥ పాటు మీ నియోజకవర్గ పరిధిలో ఫ్రాంచైజ్ పద్ధతిద్వారా ఛానల్ ఓనర్ గా తీసుకొనే సదవకాశం మాస్టర్‌కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) కలిపిస్తుంది

ఫ్రాంచైజ్ తీసుకొనే వారికీ కంపెనీ ఇచ్చే లాభాలు

1. మీ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా వార్తలు టెలికాస్ట్ చేసుకొనే అధికారం కలిపిస్తుంది.
2. ID కార్డు మరియు లోగో ఇవ్వబడును.
3. రిపోర్టర్స్ ద్వారా వచ్చిన రెవిన్యూ పైన 10% ఇవ్వబడును.
4. రిపోర్టర్/ stringer ని వారే స్వయముగా నియమించుకొనే అధికారం కలిపిస్తుంది. వారి ఆధ్వర్యములో రిపోర్టర్/ స్ట్రింగర్ పనిచేస్తారు.
5. రిపోర్టరుకు యాడ్స్ రెవిన్యూ పైన 25% కమిషన్.
6. ఆ నియోజకవర్గములో వారు పంపించిన వార్త ఒకటి తప్పనిసరిగా టెలికాస్ట్ చేయబడును.(ఒక సం॥ పాటు).
7. రిపోర్టరుకు క్యాలండర్ Advertisement లో 40% ఇవ్వబడును.
8. రిపోర్టరుకు Packages పైన 40% ఇవ్వబడును.
9. వీడియో లింక్ షేర్ చేయబడును.
10. ఇవన్నీఅగ్రిమెంట్ చేసుకున్న వారికి మాత్రమే.

ఫ్రాంచైజ్ తీసుకోవటానికి మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) కి మీరు చేయవలసిందేమిటి?
మీ ఆశయాలకు, ఆలోచనలకూ అనుగుణంగా వార్తలు టెలికాస్ట్ చేసుకొనే అధికారం తో కూడిన ఓనర్షిప్ తీసుకున్నందుకు కేవలం ఒక సం॥నికి 1,50,000 రూ ఛానల్ హ్యాండ్లింగ్ చార్జెస్ పే చెయ్యాలి.

# కేంద్రం తీరును ఎండగట్టండి

(మొదటి పేజీ తరువాయి)

టన్నుల బియ్యాన్ని) మాత్రమే సేకరిస్తామని మళ్లీ పాతపాటే పాడుతున్నది. ఆహార ధాన్యాల సేకరణ విషయంలో జాతీయ సమగ్ర విధానం ఉండాలి. అన్ని రాష్ట్రాలకు సంబంధించి ఏకరీతి విధానాన్ని అనుసరించాలి. ఈ విషయాలపై ఉభయ సభల్లో ప్రస్తావించాలి" అని సీఎం కేసీఆర్ ఎంపీలకు సూచించారు. ధాన్యం సేకరణ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న అసంబద్ధమైన, ద్వంద్వ వైఖరిని విడనాడాలని టీఆర్ఎసపీపీ డిమాండ్ చేసింది. తెలంగాణ మంత్రులతో కూడిన ప్రతినిధి బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను, అటు సీఎసతో కూడిన ఉన్నతాధికారుల బృందం కేంద్ర ప్రభుత్వ అధికారులను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినా.. ధాన్యం కొనుగోళ్లపై ఎటూ తేల్చకపోవడం సరికాదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ మేరకు ఉభయ సభల్లో రాష్ట్ర రైతాంగంతరఫున గళాన్ని వినిపించాలని, కేంద్రం తీరుపై పోరాడాలని సమావేశం నిర్ణయించింది. సమావేశంలో మంత్రులు నిరంజన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రాజ్యసభలో టీఆర్ఎస్ పక్ష నేత కె.కేశవరావు, పార్టీ ఎంపీలు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, సురేశ్‌రెడ్డి, సంతోష్‌కుమార్, బీబీ పాటిల్, కొత్త ప్రభాకర్ రెడ్డి, గడ్డం రంజిత్‌రెడ్డి, పి.రాములు, పి.దయాకర్, మాలోత్ కవిత, బి.వెంకటేశ్‌నేత, మన్నె శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేడు మంత్రి మండలి భేటీ**

తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి సోమవారం సమావేశం కానుంది. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఈ భేటి జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌ను సీఎం ఆదేశించారు. మంత్రిమండలి సమావేశంలో వరిసాగు, ?ధాన్యం సేకరణ, రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సాహించడంపై చర్చించనున్నారు. ప్రధానంగా కొవిడ్ కొత్త వేరియంట్ ఒమైక్రాన్ వ్యాప్తి, కట్టడి, ప్రభుత్వ సన్నద్ధతపై చర్చించనున్నట్లు సమాచారం.

అలాగే పోడు భూములపై క్యాబినెట్ సబ్‌కమిటీ ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. దీనిపైనా మంత్రిమండలిలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఆర్టీసీ, కరెంటు చార్జీల పెంపు అంశంపైనా చర్చించే అవకాశం ఉందని సమాచారం. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పాలసీపరమైన విధాన నిర్ణయాలు ఉండవని సమాచారం.

**సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీలు**

స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో కడియం శ్రీహరి, మహేందర్‌రెడ్డి, శంభీపూర్‌రాజు, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, వెంకట్రామారెడ్డి ఉన్నారు.



మధిర లైన్స్ క్లబ్ అధ్యక్షులు కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతులను మధిరలో తానా సంఘం అధ్యక్షులు నిరంజన్ సింగవరపు మాజీ ప్రెసిడెంట్ జై శేఖర్ తాళ్లూరి దక్షిణాఫ్రికా తెలుగు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి రాజా తదితరులు కలిశారు సొంత డబ్బులతో మధిరలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మల్లాది వాసు సవిత దంపతులను వారు అభినందించారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి బాపూలే 131 వర్ధంతి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (ప్రజాపాలన) : బహుజనుల ఆరాధ్యదైవం మహాత్మ జ్యోతిబాపూలే 131వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మ జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే స్త్రీ విద్య, మహిళా సాధికారత, కోసం పూలే చేసిన సేవలు మరువలేనివన్నారు. పూలే భార్య సావిత్రి బాయి పూలే ను భారతదేశ మొట్టమొదటి మహిళా టీచర్ గా తీర్చిదిద్ది మొదటి బాలిక పాఠశాలను ప్రారంభించారు. వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రవీణ్, మండల అధ్యక్షుడు బొట్టు పెల్లి ప్రశాంత్, కార్యదర్శి మేం గ్రే ఆకాష్,సమ్మయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



బాలాపూర్:నవంబర్28, ప్రజాపాలన (ప్రతినిది : బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పదవ డివిజన్ కార్పొరేటర్ బోద్ర మోని రోహిణి రమేష్ ముదిరాజ్ చేతుల మీదగా బూరెల సునీల్ కుమార్ కు 45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కెసిఆర్ పేదలకు చేస్తున్న సాయం నిరుపేదలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.

## శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో అంగరంగ వైభవంగా లక్ష బిల్వార్చన వనభోజన వేడుకలు



మేడిపల్లి, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శంకర్ నగర్లోని శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో లక్ష బిల్వార్చన మరియు వనభోజన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ ధర్మకర్త కృష్ణంరాజు,ధర్మరాజు ఆధ్వర్యంలో ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. పెద్దల ఆహ్వానం మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి సతీష్, బోడుప్పల్ కార్పొరేటర్ పద్మా రెడ్డి పాల్గొన్నారు. ధర్మరాజు వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయం అర్చకులు చక్రపాణి,కిరణ్ 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి కుటుంబసభ్యులకు ఆశీర్వచనలను అందచేశారు.ఆలయ అర్చకులు చక్రపాణి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం లక్ష బిల్వార్చన మరియు వన భోజనము వేడుకలలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి, సీనియర్ నాయకులు బండి సతీష్,బోడుప్పల్ కార్పొరేటర్ పద్మా రెడ్డి,ధర్మరాజు కృష్ణ,సూర్య,బాలాజీ,అఖిల్,హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ గంగపుత్ర సంఘం నూతన అధ్యక్షుడిగా పాక మధుసూదన్ మరోసారి ఏకగ్రీవం




బోడుప్పల్: బోడుప్పల్ గంగపుత్ర సంఘం వచ్చే రెండేళ్ల కాలానికి గాను నూతన కార్యవర్గ కమిటీ ఏర్పడింది. ఆదివారం ఉదయం గంగపుత్ర భవన్ లో ఉత్కంఠగా జరిగిన సర్వ సభ్య సమావేశంలో అధ్యక్షుడిగా పాక మధుసూదన్ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం పాక మధుసూదన్ రాష్ట్ర మత్స్యకారుల సమన్వయ కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర గంగపుత్ర ఐక్య కార్యాచరణ సమితి అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరిస్తున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన మధుసూదన్ మాట్లాడుతూ గంగపుత్రుల అభ్యున్నతికి తాను అహర్నిశలు కృషి చేస్తూనే ఉంటానని,అధ్యక్షుడిగా తన పని తీరుపట్ల గంగపుత్ర కుటుంబాలు సంతృప్తితో, ఎంతో విశ్వాసంతో మరోసారి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. మధుసూదన్ నియామకం పట్ల రాష్ట్ర గంగపుత్ర ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ దీటి మల్లయ్య హర్షం వెలిబుచ్చారు. నూతన కార్యవర్గంలో ఇంకా ప్రధాన కార్యదర్శిగా బంగారి కుమార స్వామి, కోశాధికారిగా నాగుల లింగమూర్తి, సహాయకోశాధికారిగా కే. జగన్నాధం, ఉపాధ్యక్షులుగా కే. బాలరాజు, ఎన్. ప్రభాకర్, పి. అశోక్, పబ్లిసిటీ కార్యదర్శిగా ఎన్. రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శులుగా ఆర్. నాగరాజు, గడప సత్యనారాయణ, టి. సూరయ్య, గుండు సత్యనారాయణ, గోకుల సత్యనారాయణ, నిర్వహణ కార్యదర్శులుగా ఎం అశోక్, ఎన్. మనోహర్, పాక బిక్షపతి, పంపరి బిక్షపతి, దీటి అనిల్ కుమార్, పి. ఎల్. ప్రేమ్ కిషోర్, సలహాదారులుగా ఆర్.బిక్షపతి, పి. మల్లేష్ రావు, జి. పోచయ్య, డి. రాజారాం, పూస యాదగిరి, ఎక్జిక్యూటివ్ మెంబర్లుగా పి. భీమరాజు, ఆర్. రాజేందర్, మాకు శివ కుమార్, కూర సంతోష్ లు నియమితులయ్యారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



బెల్లంపల్లి నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: ప్రజలకు పోలీస్ సేవలు చేస్తూ మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోసమే ఫ్రెండ్లీ పోలీసింగ్,కమ్యూనిటీ పోలిసింగ్, ద్వారా ఈ మెగా ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రామ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో లో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఓ ఎస్ డి సతీష్ చంద్ర పవార్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ అధికారి శివ కాంత్ పాండే ,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సి పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు ఎన్నో సేవా, కమ్యూనిటీ, పోలిసింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పోలీస్ ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేస్తూ అందుబాటులో ఉంటున్నారని అన్నారు. నిపుణులైన డాక్టర్ల బృందాన్ని పిలిపించి ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిపుణులైన డాక్టర్లు వచ్చారని డాక్టర్స్ చే వివిధ విభాగాల్లో తమ ఆరోగ్య సమస్యలకు సంబంధిత పరీక్షలను చేయించుకొని ఈ వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు.ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆ సమస్యలను తొలగించుకోవాలని సూచించారు.మారుమూల ఉన్న గ్రామాల నుండి వచ్చిన ప్రజల, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేశామని తెలిపారు.ఉచిత వైద్య శిబిరానికి పోలీస్ వారు అడగానే ఒప్పుకొని వచ్చిన మెడిలైఫ్ హాస్పిటల్, మంచిర్యాల డాక్టర్ల బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లను సీపీ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ మెడికల్ క్యాంపు విజయవంతం కావాడానికి కృషిచేసిన డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డిని, బెల్లంపల్లి ఏసీపి ఎడ్ల మహేష్కి, సి ఐ ప్రమోద్ రావ్, ఎస్ఐ విజేందర్ రెడ్డి లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సి పీ తో పాటు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఓ ఎస్ డి శరత్ చంద్ర పవార్, ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ అధికారి శివ కాంత్ పాండే, తదితర ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## వరుణార్చన , అభిషేక మహాహోమం డిసెంబరు 1న జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం పెద్దచెరువులో పవిత్ర కార్తీకమాసంలో డిసెంబర్ 1న వరుణార్చన , అభిషేక మహాహోమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదట ఈనెల 22న ఈ మహాహోమం నిర్వహించాలని తలపెట్టినప్పటికీ , నాలుగు రోజులపాటు కురిసిన ముసురు వర్షాల కారణంగా తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందేనని అన్నారు. డిసెంబర్ 1న ఉదయం 7.00 గంటలనుండి సాయంత్రం 5.00 గంటల వరకు వేదపండితులైన బ్రాహ్మణోత్తములు , ఋత్విక్కులతో ఈ మహాహోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు చెప్పారు. గత పదేండ్ల క్రితం వర్షాలకోసం మహా వరుణయాగం నిర్వహించిన స్థలంలోనే , వారుణార్చన చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు , మున్సిపాలిటీలనుండి పెద్దఎత్తున భక్తులు , మహిళలు , ప్రజాప్రతినిధులు , అన్ని రాజకీయ పార్టీలు , వివిధ సంఘాలు, ఆధ్యాత్మిక , భజన మండలుల సంఘాల సభ్యులు , కార్యకర్తలు పాల్గొని , వరుణ దేవుడికి అభిషేకంచేసి , హోమంలో సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొని , స్వామివారి తీర్థ ప్రసాదాలు , అన్నప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా ప్రతిఒక్కరిని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు.






## వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో లోక్ జనశక్తి బలోపేతం: భీమారావు

(మొదటి పేజీ తరువాయి)

రాం విలాస్ పాశ్వాన్ స్థాపించిన లోక్ జనశక్తి పార్టీ 21 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. దివంగత నేత, పద్మ విభూషన్ రాం విలాస్ పాశ్వాన్ తమ్ముడు, కేంద్ర మంత్రి పశుపతి కుమార్ పారస్ నాయకత్వంలో లోక్ జనశక్తి పార్టీని విస్తృత పరిచేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని పార్టీ నాయకులకు సూచించారు. అర్హులకు పథకాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను నిలదీయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్థంతి సందర్భంగా పూలే, అంబేద్కర్, పాశ్వాన్ ల చిత్ర పటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వై మధుసూదన్ రావ్, పెండ్యాల నర్సింగరావు, మేకల విజయలక్ష్మి, సుమిత్రా పర్వత, బాల భానుమూర్తి, వశపాక నర్సింహ, తనూజ, లక్ష్మి,జ్యోత్స్న పాల్గొన్నారు.

## స్టార్టప్‌లో ప్రపంచాన్ని శాసిస్తున్న భారత్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదారులతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా.. తమిళనాడులోని తూత్తుక్కుడి జిల్లాకు చెందిన రాజేశ్‌కుమార్ అనే లబ్ధిదారుడు మాట్లాడుతూ, 'మీరు ఎప్పుడూ అ?ధికారంలో ఉండాలి' అని ఆకాంక్షను వ్యక్తం చేశారు. దీనికి ప్రధాని మోదీ స్పందిస్తూ.. అధికారంలో ఉండాలని తనను ఆశీర్వదించవద్దని, ప్రజాసేవలో ఉండేలా ఆశీర్వదించాలని అన్నారు. కరోనా వైరస్ ఇంకా పోలేదని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**మ్యూజిక్ వెబ్‌సైట్లలోనూ 'మన్ కీ బాత్'..**

ప్రధాని నరేంద్రమోదీ ప్రతి నెలా నిర్వహించే 'మన్ కీ బాత్' ఇకపై అన్ని ఆడియో, మ్యూజిక్ వెబ్‌సైట్లలోనూ అందుబాటులోకి రానుంది. స్పాటిఫై, హంగామా, గానా, జియో సాన్, వింక్, అమెజాన్ మ్యూజిక్ వంటి వేదికల్లోనూ ఈ కార్యక్రమం ప్రసారం కానుంది. ప్రధాని సందేశాన్ని దేశంలోని యువతకు చేరువ చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వాధికారి ఒకరు తెలిపారు.

## మధుమేహం పేదవాడి శత్రువు

(మొదటి పేజీ తరువాయి)

పేదల పాలిటి శత్రువుగా మారింది. ఈ నేపథ్యంలో మధుమేహ చికిత్స విషయంలో.. ప్రభుత్వాలు పేదలకు సబ్సిడీలు ఇవ్వాలి. చికిత్సకు.. మరింత మంది వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి" అని వ్యాఖ్యానించారు. సగటు మధుమేహ వ్యాధిగ్రస్థుడు.. మందులపై 65% మొత్తాన్ని వెచ్చిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనాలు చెబుతున్న విషయాన్ని సీజేఐ గుర్తుచేశారు. "ప్రపంచవ్యాప్తంగా మధుమేహం ప్రధానంగా.. కొమార్బిడిటీస్ ఉన్న లక్షల మందిని కొవిడ్ బలిగొంది. రక్తంలో చక్కెర(గ్లూకోజ్) నిల్వల నియంత్రణపై ఆందోళనతో నిత్యం మథనపడుతుంటారు.

ప్రతినిమిషం.. ప్రతిరోజు ఆందోళనతో జీవిస్తారు. దీనివల్ల వారి సామాజిక జీవితంపై ప్రభావం కనిపిస్తోంది" అని వివరించారు. ఊబకాయం సమస్య, వ్యాయామం లాంటి శారీరక కార్యకలాపాలు లేకపోవడం వంటి కారణాలతోపాటు.. ఒత్తిడి కూడా ఈ వ్యాధి రావడానికి కారణమవుతోందని తెలిపారు. "ఒత్తిడితో కూడుకున్న న్యాయ వృత్తిని కాకుండా మరే ఇతర వృత్తిని ఎంచుకుని ఉంటే.. నేను దీని నుంచి తప్పించుకునేవాడినేమో" అని ఆయన వ్యాఖ్యానించారు. కొన్ని నెలల వ్యవధిలోనే మన శాస్త్రవేత్తలు, పరిశోధకులు కరోనా వ్యాక్సిన్‌ను తయారు చేశారని, కానీ దురదృష్టవశాత్తు ప్రాచీన వ్యాధి అయిన మధుమేహానికి శాశ్వత చికిత్సను కనుక్కోలేదన్నారు. ఈ విషయంపై శాస్త్రవేత్తలు దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. మధుమేహానికి సంబంధించి చికిత్సలో దేశానికి ఎంతో సేవలు అందించిన ప్రముఖ వైద్యులు ప్రొఫెసర్ మన్మోహన్ సింగ్ అహుజా, ప్రొఫెసర్ జబిర్ సింగ్ బజాజ్‌కు జస్టిస్ రమణ నివాళులర్పించారు.

## ప్రభుత్వం దిగిరాకుంటే ఢిల్లీలో దీక్ష: రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ధరకు రైతులు తమ ధాన్యాన్ని అప్పగించాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని రేవంత్‌రెడ్డి అన్నారు. "మన ఓట్లకు పుట్టిన మోదీ, కేసీఆర్.. మనపై ఈ రకమైన పెత్తనం రేవంత్‌రెడ్డితోపాటు దీక్షలో పాల్గొన్న నేతలకు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. దీక్ష ముగింపు సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఓవైపు ఆందోళనలు జరుగుతున్నా.. ఈ వానాకాలం సీజన్ తర్వాత వడ్లు కొనేది లేదంటూ అధికారుల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ స్పష్టం చేశారని తెలిపారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకుండా.. అంబానీ, అదానీలకు అప్పగించడానికి ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ బాటలు వేస్తున్నారని ఆరోపించారు.

**మిల్లర్లు అడిగిన ధరకు అమ్మాల్సి వస్తుంది..**

ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపట్టకుంటే మిల్లర్లు అడిగినచేస్తుంటే ఊరుకుందామా? టీఆర్ఎస్, బీజేపీలను బొందపెడదామా?" అని ప్రశ్నించారు. తండాలు, గూడేల్లో కాంగ్రెస్ శ్రేణులు కల్లాలకు కదలి వెళ్లాలని, దేశాన్ని కమ్ముకొస్తున్న సునామీ గురించి రైతులకు వివరించాలని పిలుపునిచ్చారు. పంటల కొనుగోలు సమస్యను పరిష్కరించాల్సిన బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు దానిని మరింత జటిలం చేస్తున్నాయని, ఈ సమస్యను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నాయని ఆరోపించారు. వద్దని ఎత్తివేసిన ధర్నాచౌక్‌లోనే సీఎం కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. మోదీ మెడలు వంచుతామని ఢిల్లీకి వెళ్లిన కేసీఆర్.. మోదీని కలవలేదని, ధాన్యం కొనాలని అడగలేదని తెలిపారు. వరి ధాన్యం గురించి కనీస అవగాహన, సమస్య పట్ల సమయస్ఫూర్తి లేని మంత్రులు మహమూద్ అలీ, కేటీఆర్‌లను కేంద్ర మంత్రి పీయూషగోయల్ వద్దకు పంపారని విమర్శించారు.

## సిపిఎం 3 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




.ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి :ప్రజల కోసం పోరాడేది సిపిఎం పార్టీ . సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములుఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం ఇంటింటికీ సిపిఎం కాంపియన్ సందర్భంగా ప్రజలను విరాళాలు అందించి ఆదరించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తెలంగాణ రాష్ట్ర 3వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సిపిఎం మాస్ ఫండ్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఈసందర్భంగా ప్రజల నుంచి రూ.50,111/-ల విరాళాలు సేకరించటం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సమేల్, మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు గణేష్, బుగ్గరాములు, జగన్, లింగస్వామి, వెంకటేష్, రమేష్, సురేష్, ప్రభుదాస్, బిక్షపతి, వెంకటేష్, విజయమ్మ, మస్కు అరుణ, స్వప్న, ఎల్లేశ్, యాదగిరి, జంగయ్య, నర్సింహ, మల్లేష్, శ్రీను, భాస్కర్, రైతు సంఘం నాయకులు ఆమని గంటి వెంకటేష్, పోల్కంపల్లి శాఖ కార్యదర్శి లు చెరుకూరి నరసింహ,వెంకటేష్, అశోక్‌లి నరసింహలి సీపీఎం పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గిరిజన యువతి కుటుంబానికి న్యాయం చేయాలి




బెల్లంపల్లి నవంబరు 28 ప్రజా పాలన ప్రతినిధి: నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన గిరిజన యువతిని ప్రేమ పేరుతో మోసం చేయడం తో ఆత్మహత్యకు పాల్పడిందని , బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బెల్లంపల్లి అఖిలపక్షం నాయకులు గెల్లి జయరాంయాదవ్ , కాశీ సతీష్ కుమార్లు డిమాండ్ చేశారు . ఆదివారం నాడు స్థానిక బాబు క్యాంపు బస్తి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మైలారం గ్రామానికి చెందిన యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి యువతి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . జంబి శ్రీనివాస్ అనే వ్యక్తి ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతో స్థానిక పోలీసులు శ్రీనివాస్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇది సరైంది కాదన్నారు . యువతికి జరిగిన అన్యాయం విషయంపై ఎస్సీ , ఎస్టీ కమీషన్ , మానవ హక్కుల సంఘానికి , డీజీలకు ఫిర్యాదు చేశాడని . పేర్కొన్నారు . అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి తీసుకువస్తూ శ్రీనివాస్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని . గిరిజన యువతి కుటుంబానికి అండగా నిలిచిన వారిపై అక్రమంగా కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు . మగవారు ఎవరు లేని సమయంలో పోలీసులు ఇంట్లోకి చొరబడి మహిళలను భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు . శ్రీనివాస్ పై అక్రమ కేసులు ఎత్తివేసి బాధిత యువతి కుటుంబానికి న్యాయం చేయకపోతే ఆం దోలనలు , రాస్తారోకోలు చేస్తామని వారు హెచ్చరించారు . ఈ సమావేశంలో నాయకులు మహేష్ బాబు , కవిరాజు పాల్గొన్నారు.

## వరిదీక్షకు తరలిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



వేడిపల్లి, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో వరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలనే డిమాండ్ తో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన వరదీక్షకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నేతలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు ఇందిరా పార్క్ వద్ద రెండో రోజు చేపట్టిన వరిదీక్షలో కూర్చొని రైతు ఉద్యమానికి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోరంపేట కృష్ణ, జలీల్ పాశ, డివిజన్ అధ్యక్షులు కొంపల్లి బాలరాజ్, ప్రకాష్ రెడ్డి ,బాకారం లక్ష్మణ్ ,సీనియర్ నాయకులూ సతి రెడ్డి ,మంద మురళికృష్ణా రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,,సుంకు శేఖర్ రెడ్డి, అస్లాం భాయ్,అలుగుల అనీల్ కుమార్,అల్వాల భాస్కర్,జనగాం రామకృష్ణ,నవీన్ యాదవ్, సందీప్,భాస్కర్,అలీం,గోరిగే మహేష్,రాంరెడ్డి,కోమటిరెడ్డి కృష్ణారెడ్డి,రఘు గుప్తా, హనుమంతు, పీటర్,సతీష్,కన్నమైన నరేష్, పాలడుగు లక్ష్మణ్,బచ్చా రాం,తైసిన్ తదితరులు పాల్గొన్నారు.

## రావినూతల పడమర తండాలో జ్యోతిరావు పూలే కు ఘన నివాళి



బోనకల్, నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామం పడమర తండ లో జ్యోతిరావు పూలే 131వ వర్ధంతిని మహిళా సంఘం మరియు గిరిజన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వామండల ఉపాధ్యక్షురాలు గుగులోతు శారద మాట్లాడుతూ సంఘ సంస్కర్త, విద్యావంతుడు, పేదల పెన్నిధి, సేవాతత్పరుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకై అందరూ కృషి చేయాలని, నేటి సమాజంలో ఉన్న రుగ్మతలను తొలగించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు, జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు ధరావతు అచ్చమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ధరావత్ సునీత,గుగులోతు లక్ష్మి, ధరావత్ సీత, గిరిజన యూత్ ధరావత్ నరేష్, భానోతు నరేష్, జొన్నలగడ్డ హేమంత్, ధరావత్ జగన్, ధరావత్ క్రిష్ణ, గుగులోతు సాయి, బానోత్ కార్తీక్, భానోత్ స్వప్న, భానోత్ దుర్గ, ధరావతు తావిరియ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసానికి దిక్సూచి రామాయణం

**ఎబిఎస్పి అధ్యక్షులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 28 నవంబర్ ప్రజాపాలన : వ్యక్తిత్వ వికాసానికి దిక్సూచి రామాయణమని అఖిల భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి కొనియాడారు. ఆదివారం వికారాబాద్ జిల్లా పరిధిలో గల పూడూరు మండలానికి చెందిన రాకంచర్ల క్షేత్రంలో పిల్లిగుండ్ల నాగభూషణం రచించిన శ్రీ మద్రామాయణం (బాలకాండ, అయోధ్యా కాండలకు సంబంధించి) బుర్రకథను గుడుపల్లి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డికి అర్పిస్తూ సత్సంగ సాహిత్యం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుర్రకథ నేటి రూపాన్ని పొందడానికి పూర్వం శైవ ప్రచారకథలుగా, తందాన కథలుగా, జంగం కథలుగా ప్రచారంలో ఉండేవని గుర్తు చేశారు. భారత స్వాతంత్ర సమరంలో జాతీయోద్యమాన్ని తీవ్రతరం చేసే ప్రచార సాహిత్యంలో భాగంగా బుర్రకథ పరిణమించిందని పరిశోధకులు శోధించి వివరించారన్నారు. జానపద ప్రదర్శన కళల్లో అంతర్భాగమైన ది గానే బుర్రకథను గుర్తించారని స్పష్టం చేశారు వాద్యాలలో మొదట కేవలం తాంబుర్రనే వాడిన కారణంగా మొదట తాంబుర్రకథ అని అన్నారు. బుర్రకథలో ప్రధాన కథకుడు ఇద్దరు వంతలు ఉంటారని చెప్పారు. పిల్లిగుండ్ల నాగభూషణం రచించిన బుర్రకథ గ్రంథంలో వంటలు లేరు ప్రధాన కథకుడు కథ చెప్పగా గా వంటలు ఆవృత పదాలు పలుకుతూ మధ్య మధ్య ఒక రహస్యం మరొకరు రాజకీయం చెబుతూ ప్రదర్శనను రక్తి కట్టిస్తారని తెలిపారు. బుర్రకథలో ప్రధాన కథకుడు ప్రేక్షకుల్ని కథలోకి లాక్కెళ్లి గమ్యం వైపు తీసుకొని పోతాడని వివరించారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన నాగప్ప పేరుతో అందరు పిలుచుకునే మా నాగభూషణం అభినందిస్తూ బుర్రకథ కళా ప్రదర్శనను ప్రపంచంలోకి ఆహ్వానిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అవధాని అంజయ్య, అధ్యక్షులు అంజిరెడ్డి,వెంకటదాసు ఉమ్మంతల పీఠాధిపతులు నాగభూషణం రచయిత, విశ్వనాథం గోపాలచారి, సాహితీసమితి అధ్యక్షులు వీరకాంతం, రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన మిర్చి రైతుకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు**



బోనకల్, నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: మిర్చి పంటలో కొత్తరకం వైరస్ సోకి నష్టపోయిన మిర్చి రైతులకు ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. మోటమర్రి గ్రామంలో బుర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏ ఐ కె ఎన్ బోనకల్ మండల 13 వ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం కొత్త రకం వైరస్ కి మిర్చి పంటలు మొత్తం తీవ్రంగా నాశనం అయ్యాయని మిర్చి వేసిన రైతు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తరకం వైరస్ నివారణకు ఉద్యానవన శాఖ ,వ్యవసాయ శాఖ అధికారులు నాసిరకంను కొనక పోవటం వల్లనే ఈ నష్టం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాలలో నష్టపోయిన మిర్చి రైతుల వివరాలు తెలుసుకొని వారి పెట్టబడును లెక్కించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం మహాసభనూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నుకోవడం జరిగింది.మోటమర్రి లో జరిగిన 13వ మహాసభ లో 11 మంది తో కార్యవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులు గా ఏలూరు పూర్ణచంద్రరావు ,చెక్కుల రామారావులను కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా నాయకులు తూము రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కు ఘన నివాళి

**ముఖ్యఅతిథిగా బీజేపీ యువ నాయకులు బిపి నాయక్**



బోనకల్, నవంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో గార్లపాడు గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అంబేద్కర్ యూత్, యువతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ యువ నాయకులు బీపీ నాయక్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విశిష్ట సేవలను కొనియాడారు. రాజ్యాంగాన్ని పటిష్టపరచిన విధానాన్ని ప్రజలందరికీ తెలియజేయడానికే రాజ్యాంగ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని, అంబేద్కర్ జీవిత చరిత్ర మీద చర్చలు, పరిశోధనలు జరగాలని,ఆయన జీవన విధానాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళకు ఆర్థిక చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుగులోత్ కిషన్నాయక్, సేవాలాల్ మహారాజ్ సమితి అధ్యక్షులు రమేష్ నాయక్, కోర్ కమిటీ సభ్యులు గోపి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే 131వ వర్ధంతి వేడుకలు



జగిత్యాల, నవంబర్, 28 ( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆదివారం రోజున మహాత్మ జ్యోతిరావు పూలే 131వ వర్ధంతిని జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాజుల నాగరాజు మాట్లాడుతూ గొప్ప మానవతా మూర్తి, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి, విద్యార్థుల విద్యాభ్యాసం కొరకు అలుపెరుగని కృషి చేసిన యోధులు, మహానుభావులు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షులు బోగోజి ముకేష్ కన్న, మహోదయ్, ఆంజనేయులు, నితిన్, వంశి, వెంకటేష్, రాకేష్, అఖిల్, రూపేష్, రాజేందర్, చంద్రమౌళి, ప్రవంజన్, రాహుల్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన తహసీల్దార్, ఆర్ ఐ



బోనకల్, నవంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలో తాసిల్దార్ రాధిక, ఆర్ ఐ గుగులోత్ లక్ష్మణ్ చొప్పాకాట్లపాలెం, ముష్టికుంట్ల, చిరునోముల గ్రామాలలో ఓటర్ నమోదు ప్రక్రియ పై సర్వే నిర్వహించారు. కొత్త ఓటరు కొరకు ఎవరైతే దరఖాస్తు చేసారో వాళ్ళ ఇంటికి రెవిన్యూ అధికారులు వెళ్లి విచారణ చేసారు.గ్రామంలో బూత్ లెవెల్ కేంద్రాలకు వెళ్లి కొత్త ఓటర్ నమోదు, తొలగింపులు, సవరణలకు సంబందించిన ఫారాలని పరిశీలించి క్రింది స్థాయి అధికారులకు తగు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



జగిత్యాల, నవంబర్ 28 ( ప్రజాపాలన ప్రతినిధి): మహాత్మ జ్యోతిరావు పూలే 131 వర్ధంతి వేడుకలు జగిత్యాలలో ఆదివారం ఘనంగా జరిగాయి. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎవరు మరువలేనివన్నారు. పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని వచ్చే జయంతి వేడుక వరకు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు చిర్ర శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపెల్లి సంపత్ కుమార్, జగిత్యాల నియోజకవర్గ అద్యక్షులు బింగి నరేష్, ప్రధాన కార్యదర్శి పాలేపు నాగరాజు, పట్టణ అధ్యక్షులు రహీం, జిల్లా నాయకులు మద్దెల నారాయణ, బత్తుల దేవేందర్, వేణు, పట్టణ ఉపాధ్యక్షులు సతీష్, గంగాదర్, రాజుతోపాటు పలువురు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజకు హాజరైన సబితా రెడ్డి



బాలాపూర్‌నవంబర్28,ప్రజాపాలన ( ప్రతినిధి) :ఆదివారం బాలాపూర్ గవర్నమెంట్ పాఠశాల లోని హరికిషన్,శ్రీకాంత్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి 18 వ పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో పాటు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ కలిసి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, అర్జున్, నాయకులు జంగయ్య, జైహింద్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, శశి, బాల్రాజ్, నరహరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 29, నవంబరు 2021

# ముడి చమురు మహా యుద్ధం!

చమురు విపణి చరిత్రలో తొలిసారిగా ఒక పక్క అమెరికా, చైనా, జపాన్, భారత్, దక్షిణా కొరియా, బ్రిటన్‌లు. మరోపక్క సౌదీ అరేబియా సారథ్యంలోని 'పెట్రోలియం ఎగుమతి దేశాల సమాఖ్య' (ఒపెక్) ప్లస్. ఒకవైపు ప్రపంచమంతటా పెరుగుతూ, మూడేళ్ళ అత్యధికానికి చేరిన ముడి చమురు ధరలకు పగ్గం వేయడానికి ఉత్పత్తి, సరఫరాలు పెంచాలంటున్న అమెరికా తదితర ఆసియా దేశాలు. మరోవైపు పెడచెవిన పెడుతున్న ఒపెక్ ప్లస్ సభ్యులు. అందుకే, 50 మిలియన్ బ్యారళ్ళ ఆయిల్ అమెరికా, 5 మిలియన్ బ్యారళ్ళు భారత్ తమ అత్యవసర నిల్వల నుంచి విడుదల చేస్తామంటూ ప్రకటించడం కీలక పరిణామం.కొన్ని ఆసియా దేశాలు కలిసొస్తున్నాయి. ధరలు తగ్గి, ద్రవ్యోల్బణం అదుపు కావడం కోసమే ఇలా రిజర్వుల నుంచి ఆయిల్‌ను విడుదల చేస్తున్నట్టు దేశాల మాట. కానీ, ఈ నిర్ణయంతో ఆశించినట్టు చమురు ధరలు తగ్గుతాయా అన్నది ప్రశ్న. పైగా, ఒపెక్ ప్లస్ దేశాల వ్యతిరేక కూటమి అన్నట్టుగా మారిన ఈ చమురు వినియోగ దేశాల చర్యకు 'ఒపెక్' ప్లస్ నుంచి ప్రతిచర్య తప్పకపోవచ్చు. వ్యూహ ప్రతివ్యూహాల మధ్య అక్షరాలా ఇది ముడి చమురు యుద్ధమే! దీనికి దారి తీసిన పరిస్థితులు అనేకం. కరోనా తారస్థాయికి చేరినవేళ చమురు సరఫరాలను 'ఒపెక్' ప్లస్ దేశాలు తగ్గించాయి. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడంతో, చమురు డిమాండ్ పెరిగింది. ఆయిల్ ధరలేమో ఈ ఏడాది 50 శాతానికి పైగా పెరిగాయి. ద్రవ్యోల్బణం భారమైంది. ఈ పరిస్థితుల్లో ఉత్పత్తి పెంచి, త్వరితగతిన మునుపటి స్థాయికి సరఫరాలు తీసుకురమ్మని ఒపెక్ ప్లస్‌ను వివిధ దేశాలు కోరాయి. అయినా లాభం లేకపోయింది.దాంతో, కలసికట్టుగా చమురు ధరకు చెక్ చెప్పడానికి అమెరికా అభ్యర్థనతో ఇతర దేశాలూ కదిలాయి. మునుపెన్నడూ లేనంత అత్యధికంగా అమెరికా విడుదల చేస్తున్న నిల్వలు ఈ డిసెంబర్ మధ్య నుంచి చివరిలోగా మార్కెట్‌లోకి రానున్నాయి. దీని వల్ల అంతర్జాతీయ ఆయిల్ మార్కెట్ నిలకడగా మారుతుందన్నది ఆశ. నిజానికి, చమురు సంక్షోభం తలెత్తిన 1973-74లో స్వతంత్ర సంస్థ 'ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ' (ఐఈఏ) ఏర్పాటైంది. 30 సభ్యదేశాల ఈ సంస్థ అప్పటి నుంచి ఆర్థిక సంపన్న దేశాల పక్షాన ప్రపంచవ్యాప్త ముడిచమురు సరఫరాలను పర్యవేక్షిస్తోంది. ఈ ఏజెన్సీ ఏర్పాటయ్యాక ఇప్పటిలా కొన్ని దేశాలు కలిసి ఓ సమన్వయంతో అత్యవసర నిల్వల నుంచి ఆయిల్ విడుదల గతంలో మూడేసార్లు జరిగింది. అవి 1991లో గల్ఫ్ యుద్ధం, 2005లో కత్రినా రీటా తుపాన్లతో మెక్సికో గల్ఫ్‌లో చమురు వసతులు దెబ్బతిన్న సందర్భం, 2011లో లిబియాలో యుద్ధంతో చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడిన సమయం! ఇప్పుడిది నాలుగోసారి. క్రిస్మస్ సెలవులు దగ్గర పడుతున్న అమెరికాలో ఇంధనం సగటున గ్యాలన్ 3.41 డాలర్లు పలుకుతోంది. 2014 నుంచి ఇదే అత్యధికం. గ్యాసోలిన్ రేటూ గత ఏడాది కన్నా 1.29 డాలర్లు పెరిగింది. అనేక సవాళ్ళతో ప్రతిష్ఠ దెబ్బతిన్న బైడెన్‌కు.. ఈ ప్రయాణాల సీజన్‌లో సగటు అమెరికన్ల కోసం నిల్వల విడుదల తప్పలేదు. ప్రపంచ చమురు వినియోగంలో అమెరికా, చైనాల తర్వాత మూడో స్థానం భారత్‌దే. తర్వాతి స్థానాలు జపాన్, దక్షిణ కొరియాలవి. ప్రపంచవ్యాప్తంగా రోజుకు 99 మిలియన్ బ్యారళ్ళ చమురు సరఫరా అవుతుంది. వీటన్నిటి అత్యవసర నిల్వలు కలిపినా, 15 రోజుల ప్రపంచ సరఫరాకే సరి. వీటిలో అత్యధికంగా 714 మిలియన్ బ్యారళ్ళ అత్యవసర నిల్వలున్నవి అమెరికా వద్దే! 39 మిలియన్ బ్యారళ్ళ నిల్వలు మన దగ్గరున్నాయి. ఇంధన ధరలు తగ్గేందుకు నిల్వలను విడుదల చేయాలని మునుపెన్నడూ లేని రీతిలో అమెరికా గత వారం అభ్యర్థించింది.ఆ ప్రతిపాదనను భారత్ మొదట ప్రశ్నించింది. చివరకు రోజువారీ దేశీయ వినియోగానికి సమానమైన మొత్తంలో 5 మిలియన్ బ్యారళ్ళ నిల్వల విడుదలకు సై అంది. ప్రతీకాత్మకమే అయినా, ఈ చర్య వల్ల మనకు లాభం కన్నా నష్టమనే వాదనా ఉంది. ఇక ప్రపంచంలో అతి పెద్ద చమురు దిగుమతిదారు చైనా. తమ దేశంలో ఆయిల్ ధరకు కళ్ళెం వేయడానికి ఈ ఏడాది ఇప్పటికే చాలాసార్లు నిల్వలు విడుదల చేసింది. వివరాలు వెల్లడించనప్పటికీ, తాజా కలసికట్టు ప్రయత్నానికీ బాసటగా నిలుస్తానంటోంది.1100 బిలియన్ బ్యారళ్ళ నిల్వలున్న ఒపెక్ ప్లస్‌కు, మరెన్నో లక్షల బ్యారళ్ళ మిగులు ఉత్పత్తి సామర్థ్యం ఉంది. అయినా సరే, డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి పెంచడం లేదు. యూరప్‌లోని తాజా లాక్డౌన్లు సహా అనిశ్చిత పరిస్థితులను సాకుగా చూపుతోంది. ఉత్పత్తిని తగ్గించి, ధరలు పెరిగేలా చేస్తోందనే అనుమానానికీ తావిచ్చింది. ఇక తప్పక... 'ప్రపంచ చమురు విపణి వేదికపై మీరే కాదు.. మేమూ ఉన్నామ'న్నట్టు ఒపెక్ ప్లస్‌కు కొన్ని దేశాలు పరోక్షంగా సవాలు విసిరినట్టయింది. డిసెంబర్ 2న సమావేశమయ్యే ఒపెక్ ప్లస్ దీనికెలా స్పందిస్తుందో, పరిణామాలెలా ఉంటాయో చూడాలి. ఇప్పటికైతే నిల్వల విడుదల ప్రకటన ప్రభావం లేదు. బుధవారం ఆయిల్ ధరలు వారంలోకెల్లా గరిష్ఠానికి చేరాయి. ఒకవేళ రేపు ధరలు తగ్గినా, అదీ తాత్కాలికమే. సరఫరాల్లో సమస్యలు తలెత్తితే తట్టుకోవడానికని పెట్టుకున్న నిల్వలతో అధిక ధరలను నియంత్రించాలనుకోవడం చురకత్తితో పెనుయుద్ధం చేయాలనుకోవడమే! తాజా చమురు పోరుతో అమెరికా, సౌదీ అరేబియా సంబంధాలూ మరింత దెబ్బతినవచ్చు. కానీ ఇప్పటికీ భయపెడుతున్న కరోనా నుంచి కొన్ని దేశాలు, ఆర్థిక మందగమనం నుంచి మిగతా దేశాలు బయటపడడమే ప్రస్తుతం కీలకం! ఒపెక్ చేతిలో ఆటబొమ్మ కాకూడదంటే, సౌరశక్తి లాంటి తరగని ఇంధన వనరుల వైపు మళ్ళడమే ఎప్పటికైనా శరణ్యం!!

# ఇరుగైనా పొరుగైనా, పురుగు ఒక్కటే!



స్వరాజ్యం కోసం తపనపడిన భారతదేశంతో వలసపాలకులు ఆడిన నెత్తుటి క్రీడలు చరిత్ర తెలిసినవారెవరూ మరచిపోలేరు. విభజించి పాలించే దుష్టత్వం, చరిత్రను మతకల్మషంలో ముంచి వక్రీకరించిన కుటిలత్వం, అనేకానేక భవిష్యత్ కల్లోలాలకు ముందే గోతులు తీసిపెట్టిన దూరదృష్టి-.. బ్రిటిష్ పాలకుల విశిష్టతలలో కొన్ని మాత్రమే. అధికార మార్పిడి జరిగి ముప్పాతిక శతాబ్ది గడుస్తున్న సమయంలో, గుర్తుపెట్టుకోవలసినవి, నయం చేసుకోగలిగినవి, విస్మరించగలిగినవి అయిన గాయాలను వేరువేరుగా గుర్తించవలసిన అవసరం ఉన్నది. ఎందుకనిపించిందో కానీ, స్వాతంత్ర్యమే కాదు, దేశవిభజనను, దాని చుట్టూ ఆవరించిన చీకటిని కూడా స్మరించుకోవాలన్నారు ప్రధానమంత్రి. అందుకోసం ప్రత్యేకించి ఒక రోజును, పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే ఆగస్టు 14ను, స్మారకదినంగా ఆయన ప్రకటించారు కూడా. దేశవిభజన గురించిన తర్జన భర్జనలు ఇంకా జరుగుతూ ఉండగానే, ఉద్రేకాలు వ్యాపించడం మొదలయింది. మానవత్వం తలవంచుకోవలసిన ఆనాటి విషాదానికి అనేక రంగస్థలాలు. ఒక్కోచోట ఒకరు బాధితులు. మొత్తంగా రెండు నవజాత దేశాలు తమ బాల్య అమాయకత్వాన్ని, స్వేచ్ఛా విలువల ధర్మావేశాన్నీ కోల్పోయి, నైతికంగా దోషులుగా నిలబడ్డాయి. అటువంటి అనేక హింసావేదికలలో, నౌఖాళీ (నవకాళి) హత్యాకాండ ఒక విషాదబీభత్సం. ఐదువేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది స్త్రీలపై అత్యాచారాలు జరిగాయి. లూటీలు, దొమ్మీలు, విధ్వంసాలు సరేసరి. పెద్దసంఖ్యలో బలవంతపు మతమార్పిడులు జరిగాయి. హిందువులు అల్పసంఖ్యాకులుగా ఉండే ప్రాంతం అది. అనేకానేక సామాజికార్థిక కారణాలు, స్థానిక ప్రేరణలు హింసాకాండకు నేపథ్యంగా చెప్పవచ్చును కానీ, బాధితులు మాత్రం అత్యధికులు హిందువులే. అక్కడి దారుణాలను తన సత్యాగ్రహంతో ఉపశమింపజేస్తానని దీక్షకు కూర్చున్న గాంధీజీ చివరకు నిరాశనే ఎదుర్కొన్నారు. దేశం సమైక్యంగా ఉండడానికి అనువైన సామరస్యం సాధ్యమేనని ఆయన నిరూపించదలచుకున్నారు కానీ, ఆయన దీక్షలో ఉండగానే దేశవిభజనకు కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. 1946 అక్టోబర్‌లో, సరిగ్గా 75 సంవత్సరాల కిందట దుర్గాపూజల రోజుల్లోనే, నవకాళిలో చిచ్చు రాజుకున్నది. తరువాతి కథ తెలిసిందే. చిటగాంగ్ డివిజన్‌లోని నవకాళి, దేశవిభజనతో బంగ్లాదేశ్‌లో భాగమైంది. ఇప్పుడు మళ్లీ ఈ ఏడాది అక్టోబర్ దుర్గాపూజ రోజుల్లోనే తిరిగి మతహింస మొదలైంది. అనేక దుర్గా మండపాలు, దేవాలయాలతో పాటు, నవకాళిలోని 'ఇస్కాన్' దేవాలయం కూడా ధ్వంసమయింది. హత్యలు, లూటీలు, గృహదహనాలు, అత్యాచారాలు ఏదో ఒక స్థాయిలో పదిహేను రోజుల దాకా సాగుతూనే ఉన్నాయి. కఠినచర్యలు తీసుకుంటానన్న ప్రధాని హసీనా మాటలు శుష్కంగానే మిగిలిపోయాయి. ఆనాడు జాతీయోద్యమ విలువలు దేశవిభజన హింసాకాండ ముందు వీగిపోయాయి. ఇప్పుడు, బంగ్లాదేశ్ తనను తాను సంపాదించుకున్న యాభైఏళ్లకు, వంగ సాంస్కృతిక విలువన్నీ మంటకలిసి, మరో మతోన్మాద జాతి రూపుదిద్దుకుంటున్నది. బంగ్లాదేశ్ ఏర్పాటు వెనుక అంతర్జాతీయ వ్యూహాలు, భూభౌగోళిక రాజకీయాలను ఎట్లా పరిగణించినప్పటికీ, బంగ్లా ప్రజలు చేసింది, మతభావనను అధిగమించిన లౌకిక ఉద్యమం. మతం ఒక్కటే అని కదా, సాటి బెంగాలీల నుంచి విడిపడి తూర్పు బెంగాల్‌గా మారింది! కానీ, సాటి మతస్థులే, భాష పేరుతో సంస్కృతి పేరుతో హీనపరుస్తుంటే, సైనిక పాలనలు అణగార్చి వేస్తుంటే, తూర్పు బెంగాలీలు తిరగబడ్డారు. బంగ్లా మాట్లాడుకునే ముస్లిములు వేరు, మేము విడిగా ఉంటాము అని ఆకాంక్షించి అవతరించిన దేశం, ఎక్కువ కాలం సెక్యులర్‌గా మిగలలేదు. 1988లో ఇస్లామిక్ దేశంగా మారిన బంగ్లాదేశ్‌ను తిరిగి, తన తండ్రి హయాంలో ఏర్పడిన 1972 నాటి సెక్యులర్ రాజ్యాంగాన్ని పునరుద్ధరిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన షేక్ హసీనా, మళ్లీ ఆ ఊసే ఎత్తలేదు.నిరుపేద దేశంగా ఉన్న బంగ్లాదేశ్‌ను రాజకీయ అస్థిరత, సైనికపాలనలు మరింత కుంగదీశాయి. రాజకీయ వైఫల్యాలు సంక్షోభాలకు దారితీస్తాయి, ప్రజలు తీవ్రపరిష్కార మార్గాలు వెదుక్కునేటట్టు చేస్తాయి. మతాన్ని తిరస్కరించి, సొంత సంస్కృతి కోసం పోరాడిన వారు, మతతీవ్రవాదానికి ఆకర్షితులు కావడం మొదలయింది. పాకిస్థాన్‌లో లాగే, బంగ్లాదేశ్‌లో కూడా నాయకులు, మతోన్మాద శక్తులను సంతృప్తిపరచడానికి ప్రయత్నించవలసి వస్తోంది. భారతదేశంలో ఉన్న మతసామాజిక పరిస్థితులను చూపి, తమ దేశంలో సామరస్యాన్ని భగ్నపరిచేందుకు అక్కడి ఉన్మాద శక్తులు ప్రయత్నించసాగాయి. ఈ నెలలో మతహింసాకాండ తీవ్రం కాగానే, దుండగులను ఒకపక్క హెచ్చరిస్తున్నట్టు ప్రకటిస్తూనే, భారతదేశంలో బంగ్లా హింసకు ప్రతిఫలనాలు లేకుండా చూసుకోవాలని హసీనా 'హితవు' చెప్పడం వివాదాస్పదం అయింది. ఉపఖండంలో మతసామరస్యం అన్నది ఏ దేశానికి ఆ దేశంలో విడివిడిగా నెలకొనేది కాదని, పరస్పరాధారితం అన్న అర్థాన్ని బంగ్లా ప్రధాని వ్యక్తం చేయడంలో అనేక అన్వయాలను గ్రహించవచ్చు. ఆశ్చర్యకరంగా, భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ పరిణామాల విషయంలో మితభాషిత్వం ప్రకటించింది. ఇటువంటి సందర్భాలలో వీరంగం వేయాలని ఆశించే ఔత్సాహికులకు మోదీ ప్రభుత్వం తీరు మింగుడు పడడం లేదు కూడా. ఏమి చేయాలో తెలియక, మత ఉద్రిక్తతల మీద ఆధారపడి జీవించేవారు, ఇదే అదనుగా భారతదేశపు లౌకికవాదులను విమర్శిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసను మీరెందుకు ఖండించడం లేదు? అంటూ నిలదీస్తున్నారు. నిజానికి, బంగ్లాదేశ్ ప్రభుత్వానికి లేఖాస్త్రాలు సంధిస్తూ, విమర్శలను గుప్పిస్తున్నవారిలో భారతీయ లౌకికవాదులే ఎక్కువ. ముఖ్యంగా పశ్చిమబెంగాల్ నుంచి మేధావులు, రచయితలు పుంఖానుపుంఖంగా బంగ్లాదేశ్‌లో మైనారిటీల రక్షణ కోసం విజ్ఞప్తులు చేస్తున్నారు. బంగ్లాదేశ్‌కు ఉన్న మరొక దురదృష్టం ఏమిటంటే, అక్కడ మన దేశంలో ఉన్నంత మధ్యతరగతి మేధావి వర్గం, పౌరసమాజం లేకపోవడం. తప్పొప్పులు తెలిసి, నలుగురికి చెప్పగలిగినవారిలో అత్యధికులను వివిధ ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వంతో సహా, మూగబోయేట్టు చేశాయి. అదృశ్యాలు, అపహరణలు, చట్టబాహ్య హత్యలు, బంగ్లాదేశ్‌లో నిర్బంధాలు చెప్పనలవికానివి. అయినప్పటికీ, బలహీనంగా అయినా కొన్ని గొంతులు పెగులుతూనే ఉన్నాయి. బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మొర్తాజా, రంగ్‌పూర్‌లో జరిగిన హింస, గృహదహనాలు తన గుండెను గాయపరిచాయని అన్నాడు. "స్కాట్ లాండ్ చేతిలో టి20 మ్యాచ్ ఓడిపోవడం ఒక నష్టం అయితే, మరో నష్టం యావత్ దేశానిది. ఈ ఎరుపూ ఈ ఆకుపచ్చా కాదు మనం చూడాలనుకుంటున్నదీ, ఎన్నో స్వప్నాలు, ఎన్నో కష్టార్జిత విజయాలు ఒక్క దెబ్బతో తుడిచిపెట్టుకుపోయాయి, అల్లా మనలకు దారి చూపించుగాక" అని మొర్తాజా చేసిన ప్రకటన సాహసంతో కూడినదే. భారతదేశంలోని అనేక పరిణామాలు అంతర్జాతీయ సమాజం దృష్టికి వెళ్లినప్పుడు, కొన్ని స్పందనలు రావడం సహజం భారతదేశంలో గత ఏడేళ్లుగా నెలకొని ఉన్న భావ వాతావరణంపైన, ఇటీవలి రైతు ఉద్యమం మీద అంతర్జాతీయ ప్రముఖులు వ్యాఖ్యలు చేసినప్పుడు, కొన్ని దేశాల నుంచి విమర్శలు వచ్చినప్పుడు, మన దేశంలోని అధికార ప్రతినిధులు కొందరు 'ఆంతరంగిక వ్యవహారాలలో బయటివారి జోక్యం కూడద'న్న ధోరణిలో ప్రతివిమర్శలు చేశారు. ఇప్పుడు బంగ్లా సంఘటనలపై మితిమీరి వ్యాఖ్యానిస్తే, అటువంటి సమాధానమే వస్తుందేమోనన్న భయం ప్రభుత్వ పెద్దలలో ఉండవచ్చు. సంఘటనలు బాధాకరమని, హసీనా చిత్తశుద్ధి మీద నమ్మకం ఉన్నదని ఒక ప్రకటన అయితే చేశారు కానీ, అంతకుమించి పెదవి విప్పలేదు. ప్రభుత్వాధినేతల భక్తులు మాత్రం, చూశారా, పౌరసత్వ చట్టం ఆవశ్యకత అర్థం అయిందా, ఆ మతం వారి దుర్మార్గం తెలిసివచ్చిందా అన్న తీరులో సామాజిక మాధ్యమాలలో ఆవేశపడుతున్నారు. నవకాళీ అయినా, గుజరాత్ అయినా భౌగోళిక ప్రదేశాలు మాత్రమే కావు. అవి మన మనస్సులను ఆవరించే ద్వేషోన్మాదవేదికలు. అసహనానికి పాలుపోసి పెంచి, ఏదో ఒక వర్గాన్ని పరాయిగా చిత్రించి దానిపై కార్పణ్యాన్ని చిమ్ముతూ, ఇక్కడ కూడా, మన దేశంలో కూడా, సందర్భం వచ్చినప్పుడు బద్దలయ్యే అగ్నిపర్వతాలుగా మనుషులను మార్చుకుంటున్నాము. ఈ దేశం మాది కూడా కదా, మే మిక్కడే ఉంటాం, ఉండడానికి పోరాడతాము-.. అని బంగ్లా హిందువులు అంటున్నారు. ఆ మాటలు మన దగ్గర కూడా విన్నట్టు లేవూ? బాధితుల భాష ఎక్కడైనా ఒక్కటే. ఇతరులు ఏది చేస్తే నీకు కష్టం కలుగుతుందో, నువ్వది ఇతరులకు చేయకపోవడం కంటె మించిన ధర్మం లేదంటుంది భారతం. బాధితుల నెప్పిని పంచుకోవాలనుకుంటున్నప్పుడు, మనం ఇతరులకు ఎప్పుడూ బాధ కలిగించకూడదని నేర్చుకుంటాము. వలసపాలన, దుర్మార్గ దేశీపాలన కలసి ఉపఖండ ప్రజల మెదళ్లలో దట్టించిన ద్వేషభాస్వరాన్ని కడిగిపారేయకపోతే, దేశం పేరేమైతేనేమి, మతం ఏదయితేనేమి, అంతటా ఒకే నెత్తురు!

# తగ్గేదేలే...!

'ఆహా ఏమి రుచి అనరా మైమరచి' అని లొట్టలేసుకుంటూ... తినని భారతీయుడు...ముఖ్యంగా ఆంధ్రుడు వుండడంటే అతిశయోక్తి కాదు. విందుల్లోనైనా... ఇంట్లోనైనా... నచ్చిన వంటకం వాసన నాసికను తాకితే చాలు...ఎప్పుడెప్పుడు తినాలా అని నాలుక నాట్యమాడుతుంది. అందుకే మరి... 'వివాహ భోజనంబు వింతైన వంటకంబు../ వియ్యాల వారి విందు...హహహ నాకె ముందు' అంటూ విందు భోజనాలకూ ముందు వరుసలో వుంటాం. ఇప్పుడా అనుభూతిని దూరం చేస్తున్నాయి ఆకాశాన్నంటే ధరలు. ఒక్కటేమిటి...పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల నుంచి నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరల వరకూ అన్నీ సామాన్యుడికి అందనంత దూరంలోనే వున్నాయి. అప్పట్లో... 'ఏం కొనేటట్టులేదు, ఏం తినేటట్టులేదు, నాగులో నాగన్న/ ధరలిట్టా పెరగబట్టె నాగులో నాగన్న/ ధరల మీద మనుబొయ్య నాగులో నాగన్న!' అంటూ పెరిగిన ధరలపై పాటలు కట్టేవారు. దాదాపు నలభైయ్యేళ్ల క్రితం వచ్చిన 'వేయి చేతులు కలపండీ' అనే నాటికలో తెర తీయగానే వైకుంఠం అనే వ్యక్తి పైకి చూస్తూ వెతుకుతుంటాడు. కైలాసానికి ఏమీ అర్థంకాక 'ఏమిటీ అక్కడేమున్నాయి?' అని ప్రశ్నిస్తాడు. 'అదుగో సరుకుల ధరలు...ఆ చుక్కల్లో కనపడుతున్నాయా!?' అని ఎదురు ప్రశ్న వేస్తాడు. అప్పుడు పైసల్లో పెరిగిన ధరలు...ఇప్పుడు వందల్లో పెరుగుతూ... ఆ చుక్కలనే దాటి పోటీపడుతున్నాయి. ప్రస్తుతం సగటు మనిషి జీవితమంతా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ చుట్టే తిరుగుతోంది. ఒకవైపు నిత్యావసర ధరలు... మరోవైపు కూరగాయల రేట్లు సామాన్యులను వణికిస్తున్నాయి. ఆకు కూరల ధరలు సైతం ఆకాశంలో విహరిస్తున్నాయి. 'మెత్త వంకాయలతో చట్నీ చేసేదా/ టమాటాతో కలిపీ వండిపెడితే మీరూ/ అన్నమంత వదిలేసీ ఒట్టి కూర తింటారు...' అంటాడు సినీకవి సీతారామ శాస్త్రి. ఇప్పుడసలు సామాన్యులు టమాటాలు కొనే పరిస్థితే లేదు. క్రిసిల్ అధ్యయనం ప్రకారం... ప్రస్తుతం కిలో రూ.100 వరకు ఉన్న టమాటా ధర...మరో రెండు నెలల వరకు 'తగ్గేదేలే...!' అంటోంది. మిగతావాటి పరిస్థితీ అదేవిధంగా వుంది. దీనివల్ల సామాన్యులపై 30 నుంచి 40 శాతం వరకు అదనపు భారం పడుతోంది. ప్రతి మనిషీ రోజూ 165 గ్రా. కూరగాయలు తినాలని న్యూట్రిషియన్లు సూచిస్తున్నారు. అయితే ఆ మేరకు ప్రజలు తింటున్నారా అంటే... లేదనే చెప్పాలి. మహిళల్లో 57 శాతం మంది రక్తహీనతను ఎదుర్కొంటుండగా.. ఆరు నెలల నుండి ఐదేళ్లలోపు పిల్లల్లో 67.1 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5) వెల్లడించింది. రక్తహీనత మొత్తం ఆరోగ్యంపైనే ప్రభావం చూపిస్తుంది. ఈ సమస్య దేశంలో 14 రాష్ట్రాల్లో అత్యధికంగా వుంది. కరోనాతో ఉపాధి కోల్పోయి, ఆదాయాలు పడిపోయి...సామాన్యుల ఆహార వినియోగం తగ్గిపోయింది. ఒక్కపూట భోజనంతో, సగం కడుపుతో జీవనం కొనసాగిస్తున్న ప్రజలు ఈ దేశంలో సగానికి పైగా వున్నారు. ముఖ్యంగా ధరల పెరుగుదల వల్ల కుటుంబంలో ఎక్కువగా ఒత్తిడికి, ఆహారలేమికి గురయ్యేది మహిళలే. కాగా, కనీస మద్దతు ధరలేక రైతులూ దోపిడీకి గురవుతున్నారు. 'ఆకాశం అంటుకునే ధరలొకవైపు/ అంతులేని నిరుద్యోగమింకోవైపు/ అవినీతి, బంధుప్రీతి చీకటి బజారు/ అలుముకున్న ఈ దేశం ఎటు దిగజారు' అంటూ ఆవేదన చెందాడు మహాకవి శ్రీశ్రీ. పెట్రోలు, డీజిల్ ధరలు రోజూ పెరుగుతూనే ఉన్నాయి. దీంతో నిత్యావసరాల ధరలూ పెరిగాయి. ఇవి పండించే రైతు కూడా గిట్టుబాటు ధరలేక, తాను కొనుక్కోలేక ఆకలితో మాడుతున్నాడు. కరోనా పుణ్యమాని... ప్రాణాలను కాపాడే మందుల ధరలు సైతం గతం కంటే రెట్టింపయ్యాయి. ధరలు పెరగడం చాలా సహజం అన్నట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తుంటే, అంబానీ, అదానీ లాంటివాళ్లు వేలకోట్లలో తమ ఆదాయాలు పెంచుకుంటున్నారు. దేశానికి తిండిపెట్టే రైతులు ఏడాది పాటు నిరసన తెలిపినా పట్టించుకోని మోడీ, రాష్ట్రంలో ఒకరినొకరు దూషణలతో కాలం గడుపుతోన్న పాలకులు ప్రజల్ని ఎప్పుడో గాలికొదిలేశారు. ఇప్పుడు కావాల్సింది... పాలకులను ప్రశ్నించే చైతన్యం. 'ధరలు దించండి!' అని నినదించే గళాలు. ప్రజలు, ప్రజాసంఘాలు ఉద్యమ కెరటాలై ఎగసిపడాలి. నింగినంటిన ధరలను నేలకు దించేలా ఒత్తిడి పెంచాలి.

## అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి పూలే



జగ్గయ్యపేట పట్టణంలో జ్యోతిరావు పూలే 131 వ ర్ధంతి సందర్భంగా విజయవాడ రొడ్డులో గల ఆయన విగ్రహం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాక ర్, రాష్ట్ర వ ర్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ పూలమా ల తో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సందర్భం గా వారు మాట్లాడుతూ మహత్మ జ్యోతిరావు పూలే గారు ఆయన జీవిత పర్యంతం బడుగు బలహీన వ ర్గాల,అణగారిన ప్రజల ఎదుగుదల కోసం పనిచేసారు అని,అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆహర్నిశలు పాటుపడిన మహెూన్నత వ్యక్తి అని,స్త్రీ ఉ ద్ధరణ కోసం , సమాజంలో అణచివేత కు గురి అవు తున్న పేదలకు సమన్యాయం కోసం పని చేసిన జ్యో తిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివా ళులు అర్పించడం భారతీయులు గా గర్వించదగ్గ వి షయం అని,ఆధునిక భారతాన సైద్ధాంతిక చర్చలు కొనసాగేందుకు ప్రజా వికాస మేధో వాదనలకు ఆనా డే తెరలేపిన తాత్వికుడు మేధావులు జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్య క్రమంలో ఫీరోజ్ ఖాన్ గారు,వట్టెం మనోహర్,కొలగాని రాము గారు, శామ్యూల్ , షేక్ ముజీమ్, షేక్ ఖాదర్ , చంద్రమౌళి తదితర ముఖ్య వైసీపీ నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



పెనుగంచిప్రోలునవంబర్ 28 ప్రజాపాలనప్రతినిధి:పె నుగంచిప్రోలు గ్రామంలోని స్థానిక పరమట బజారున ఎన్టీఆర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే వ ర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడుచింతల సీతారామయ్య ఆధ్వ ర్యంలో మరియుమండల బీసీ సెల్ అధ్యక్షుడు కొలి పాక బ్రహ్మం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు హక్కు కల్పించిన నేత ఉన్నా రంటే బీసీలకు విద్య ఉపాధ్యాయ సాధ్యపడింది అం టే అది ఒక మహాత్మ జ్యోతిరావు పూలేవల్లేజరిగింద ని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యు లు గజ్జీ కృష్ణమూర్తి మాజీ గ్రామసర్పంచి జిల్లే పల్లి సు ధీర్ లగడపాటి ప్రవీణ్ కాకాని బ్రహ్మం కందిమల్ల హ నుమంతరావు తాడిపినేని సత్యనారాయణతదిత రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.20 లక్షలచెక్కు అందజేత



నరసాపురం, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట వరమని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలంలోని గొంది గ్రామంలో ఇటీవల అనారోగ్యానికిగురై మరణించిన శీలబోయిన చిరంజీవి వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన 20 లక్షల రూపాయల విలువగల చెక్కును శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు వారి ఇంటికివెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్దమొత్తంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మంజూరుచేసి పేదలకు సహాయంచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలతరపున కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ ద్వారా సుమారు 2000 పైబడిన జబ్బులకు వైద్యంఖర్చు వెయ్యిరూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ ఆసుపత్రులలో ఉచితవైద్యం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. శీలబోయిన చిరంజీవి వైద్యఖర్చుల నిమిత్తం ఉన్న పొలాన్ని అమ్ముకొని సుమారు 80 లక్షలు ఖర్చుచేశారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే 20 లక్షలు రూపాయలు మంజూరుచేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో 400 మందికి సుమారు నాలుగున్నర కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదరులకు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇంకా ఇతర జబ్బులకు వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయంఅందించి ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వలక్ష్యమని శాసనసభ్యులు ప్రసాదరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, పార్టీ నేతలు చాగంటి సత్యనారాయణ, బర్రి శంకర్, దొంగ మురళికృష్ణ, కావలి నాని, యర్రంశెట్టి శ్రీనివాసరావు, జేవీఆర్, ఉంగరాల రమేష్, కవురు ధర్మారావు, మద్దాల శ్రీ కృష్ణఆంజనేయులు, పెదపాటి శ్రీను, యర్రంశెట్టి నరేష్, అంగడి ధర్మారావు, మోకా కృష్ణ, పెదపాటి రమేష్, అంగాడి నాగేశ్వరరావు, మద్దాల నాగేంద్ర, యర్రంశెట్టి నర్సింహారావు, శీలబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో క్యాన్సర్ నిర్మూలన: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆరోగ్యానికి మించిన సంపద లేదని ముందస్తు అవగాహనతో చికిత్సలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నిర్మూలించవచ్చని ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారు అన్నారు. సత్యనారాయణపురంలోని ఎ.కె.టి.పి.ఎం. హైస్కూల్ లో స్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తి ఆధ్వర్యంలో ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి వారి సౌజన్యంతో పేదలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలలో చైతన్యాన్ని పెంచి.. క్యాన్సర్ వ్యాధి మరణాలను తగ్గించే ప్రయత్నం చేస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. క్యాన్సర్ నిపుణుల సాయంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం ద్వారా వీలైనంత తొందరగా వ్యాధిని గుర్తించి వారికి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అవకాశం ఉంటుందన్నారు. ఏటా భారతదేశంలో



పది లక్షలకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, కాలేయ క్యాన్సర్, రక్త క్యాన్సర్, బోన్ క్యాన్సర్ లాంటి అనేక రకాలైన కాన్సర్లు మనిషి ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తున్నా యన్నారు. అయితే ముందస్తు నిర్ధారణ, నివారణ చర్యలతో పాటు ఆధునిక చికిత్సను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ మరణాలను చాలా వరకూ నివారించే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. వ్యాధిని ఎంత త్వరగా గుర్తిస్తే, అంత సమర్థవంతంగా చికిత్స అందించడానికి అవకాశం ఉంటుందని మల్లాది విష్ణు గారు అన్నారు. కావాల్సినంత శారీరక వ్యాయామం, పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా కూడా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు. మరోవైపు పొగాకు ఉత్పత్తుల వినియోగం కారణంగా 71 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలు నమోదవుతున్నాయని.. ఇది మొత్తం క్యాన్సర్ మరణాల్లో 22 శాతంగా ఉందన్నారు. కాబట్టి పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని పూర్తిగా పక్కనపెట్టాలని సూచించారు. ప్రాణం విలువ తెలిసిన వ్యక్తిగా, ప్రతి ఒక్కరికి మంచి వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి గారు పనిచేస్తున్నారని మల్లాది విష్ణు గారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే ధ్యేయంగా అడుగులు వేస్తూ.. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సేవల్లో ఘననీయమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 1,096 చికిత్సలను మాత్రమే ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురాగా.. వాటిని ఈ ప్రభుత్వం 2,446 కు పెంచడం జరిగిందన్నారు. ఆస్పత్రుల బకాయిలను సైతం ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా పొరుగు రాష్ట్రాల్లోని 130 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పేదలు వైద్యం పొందే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. కోవిడ్ బాధితులకు ఉచితంగా వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా అందిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచామన్నారు. అదేవిధంగా ఏవైనా ప్రైవేట్ ఆస్పత్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని వెల్లడించారు. లిస్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తి మాట్లాడుతూ..లి సీఎం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తోందని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారి ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ లోనూ శర్వాణీ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం వైద్య నిపుణులు దాదాపు 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ కార్పొరేటర్లు బాలి గోవింద్, పెనుమత్స శిరీష సత్యం, డివిజన్ ఇంఛార్జి దోనేపూడి శ్రీనివాస్, నాయకులు మైలవరపు రాము, కమ్మిలి రత్న, కె.ఫణి, సనత్, రాజశేఖర్, ఉద్ధంటి సురేష్, బంకా భాస్కర్, డాక్టర్లు అరుణ, రిహానా, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆర్ఐఓకి పీ డీ ఎస్ యూ వినతి





అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి : ఎఫ్ ఐ ఐ టి జె ఇ ఇ విద్యాసంస్థ విద్యార్థి హరిబాబు ఆత్మహత్యపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ) రవికుమార్ కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆదివారం ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీ విభాగం వద్ద ఆర్ఐఓ కి వినతి పత్రం అందజేశారు. అనంతపురం జిల్లాకు చెందిన హరిబాబు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. కళాశాల యాజమాన్యం ప్రైవేట్ భాగస్వామ్యంతో హాస్టల్ నిర్వహిస్తున్నది. శనివారం ఉదయం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు అన్వేషించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రతినిధి బృందం ఆర్ఐఓ ని కోరింది. కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల బలవన్మరణాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని తెలిపారు. ఫీజులు,ర్యాంకులపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల మానసిక స్థితిపై యాజమాన్యాలకు లేదని తెలిపారు. యాజమాన్యాలు రాత్రి వరకు యథేచ్ఛగా తరగతులు నిర్వహిస్తున్నాయని ఆర్ఐఓ దృష్టికి తీసుకెళ్లారు. శిక్షణా సంస్థ పేరుతో ఎఫ్ ఐ ఐ టి జె ఇ ఇ యాజమాన్యం ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రైవేటు వసతి గృహాల్లో విద్యార్థులపై పర్యవేక్షణ కొరవడిందని తెలియజేశారు. చదువుల భారం,మానసిక ఒత్తిడి,వసతి గృహంలో సరైన పర్యవేక్షణ లేని కారణంగానే హరిబాబు బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆర్ఐఓ కి తెలిపారు. హరిబాబు తల్లిదండ్రులు చెల్లించిన మూడు లక్షల 50 వేల ఫీజు తిరిగి తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే కాకుండా విద్యార్థి మృతి కి ఎక్స్గ్రేషియా 25 లక్షలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ కళాశాలల్లో ఆత్మహత్యలపై దృష్టి సారించాలని కోరారు. పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎ.రవిచంద్ర,నగర అధ్యక్షులు ఐ.రాజేష్ నాయకులు సి. హెచ్.సందీప్ తదితరులు ఆర్ఐఓ వినతి పత్రం అందజేశారు.

## వరదలతో నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి: కంచర్ల



కావలి నవంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి :వరదలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని భాజాపా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మురళీ కృష్ణనాయుడు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో వర్షాల కారణంగా వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు అసమర్ధ పాలనను చూస్తున్నారని ,బుద్ధి చెప్పే రోజుల దగ్గర పడ్డాయని అన్నారు. చేతగాని ఈమంత్రులు నీటిపారుదల శాఖ మంత్రి , వ్యవసాయశాఖమంత్రి , ఆరోగ్యశాఖమంత్రి , పౌరసరరాలశాఖ మంత్రులు ఎప్పుడైన వారి వారి శాఖల అధికారులతో సమీక్షించార అనవసర విషయాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న అన్నారు. వీరిని మంత్రులు అంటారా అని ప్రశ్నించారు. మంత్రులకు సమీక్ష నిర్వహించే దమ్ములేదు , అధికారులు వీరి మాటలను లెక్క చేసే పరిస్థితి లేదని అని ఎద్దేవా చేశారు. నెల్లూరుజిల్లా పెన్నా వరద ప్రవాహానికి 30 వేల ఎకరాలు లో ఇసుక మేటలు కోతలు ఏర్పడ్డాయి అర అడుగు గు దాటి ఇసుకమేట ఉంటేనే అధికారులు పరిగణలోకి తీసుకుంటా అంటున్నారు 4ు5 అంగుళాల లో ఇసుక మేటలు ఉన్న వాటిని తొలగించుకునేందుకు ఎకరాకు 15 వేల రూపాయలు ఖర్చవుతుంది . పెన్నా వరద ప్రవాహానికి రబీ సీజన్ వరి పంట 12500 ఎకరాల్లో దెబ్బతింది రైతు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపోవడం జరిగింది అన్నారు. అధికారులు ఖరీఫ్ వరి పైరుకు 1000 ఎకరాలు మాత్రమే నష్టపోయినట్లు ఆ నష్టానికి మాత్రమే నామమాత్రపు ఇన్పుట్ సబ్సిడీ కొరకు ప్రయత్నిస్తున్నారు రాష్ట్రంలో రబీ , ఖరీఫ్ సీజన్లో ఉన్నా నెల్లూరు జిల్లాలో మాత్రం లేట్ రబీ లేక ఎర్లిఖరీఫ్ పంట పేరుతో వరి సాగు చేస్తారు వాస్తవ పరిస్థితుల మేరకు రైతులకు పెట్టుబడి కింద ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెన్నా వరద ఉధృతికి 49 వేల గృహాలలోకి వరద నీరు చేరడం వలన 25 వేల రూపాయలు నష్టం వాటిల్లడం జరిగిందని అన్నారు. వరద ప్రవాహాన్ని కి దెబ్బతిన్న బాధిత ప్రజలు , రైతులు జరిగిన నష్టాన్ని స్వయంగా అధికారుల దృష్టికి మరియు వరద నష్టాన్ని అంచనా వేసే బృందాల దృష్టికి తీసుకువెళ్లి నష్ట పరిహారం తెలియ చేసుకోవాలని వరద బాధితులను ఆదుకోవాలని భారతీయజనతాపార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని కోరారు.

## ఎమ్మెల్యే ముదునూరి పరామర్శ



నరసాపురం, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇటీవల అనారోగ్యానికిగురై మరణించిన నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన చాగంటి వరలక్ష్మి కుటుంబ సభ్యులను ఆదివారం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, పార్టీ నేతలు ఆంద్రాజు చల్లారావు, దొంగ మురళికృష్ణ, చాగంటి సత్యనారాయణ, కోటిపల్లి దొర్రయ్య, దేశింశెట్టి సురేష్, వెన్నా మురళి, ముద్దాల సురేష్, చాగంటి నాని తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల కార్తీక వన సమారాధన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామనవంబర్28ప్రజాపాలనప్రతినిది: పట్టణ మునేటి ఒడ్డున గల మామిడి తోటల్లో నిర్వహించిన విశ్వబ్రాహ్మణుల కార్తీక వనసమారాధన వేడుకలో శా సనసభ్యుడు మొండితోక జగన్ మోహన్ రావు ము ఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ కార్తీక మా సం సందర్భంగా వనసమారాధనలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందని ,అందరూ కలిసి పిల్లాపాపలతో- కుటుంబసభ్యులతో ఆహ్లాదకర వాతావర ణంలో కలిసిమెలిసి వేడుకను నిర్వహించుకోవడం ఆ నందదాయకమని తెలిపారు ,ఇటువంటి కార్యక్ర మా లతో తోటివారిలో ఐక్యత కలిగి ,స్నేహపూర్వక భావం సంతరించుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారులు మరియు ప్రజలు, అప్రమత్తంగా ఉండాలి



లింగసముద్రం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 28: లింగసముద్రం మండల పరిధిలో ఉన్న రాళ్ల పాడు ప్రాజెక్ట్ ఎగువన వర్షాలు విస్తారంగా కురుస్తుండడం తో ప్రాజెక్టుకు నీరు ఎక్కువగా వస్తూ ఉండడంతో ఒకటవ నంబర్ గేట్ ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు లింగసముద్రం తహశీల్దార్ తెలిపారు. తహశీల్దార్ మీడియా తో మాట్లాడుతూ ప్రాజెక్ట్ పూర్తి నీటి సామర్థ్యం వరకు నీరు చేరుకున్నాయని, ఎగువ నుండి వచ్చే నీరుతో ప్రమాదం లేకుండా కిందకు 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నాం అన్నారు. మండలంలో పనిచేసే గ్రామ రెవిన్యూ అధికారులు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు సిబ్బంది గ్రామాలలో ఉండి పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రభుత్వము హెచ్చరిక నేపథ్యంలో ప్రాజెక్టు నుండి ఎక్కువ నీటిని దిగువకు వదిలే అవకాశం ఉందని అందువలన గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ పనిచేసే గ్రామాల్లో ఉండి అక్కడి పరిస్థితులును పశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లో తట్టు ప్రాంతాలలో ఎవరైనా ఉంటే వారిని వెంటనే ఖాళీ చేయించి గ్రామంలోని పాఠశాలల్లో ఉంచాలని ఆయన ఆదేశించారు. పెద్దపవని వద్ద ఉప్పుటేరు లోని నీటి పారుదలను బట్టి ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియపరుస్తూ పెద్దపవని గ్రామ రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## కళకళలాడుతున్న చెరువులు



గుడ్లూరు, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 28: గుడ్లూరు మండల పరిధిలోని చెరువులన్నీ ఇటీవల తరచుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా నిండి ఎక్కువగా వున్న నీరు చెరువు అలుగు ప్రాంతంలో నుండి ఉదృతంగ బయటకు ప్రవహిస్తుంది. అంతేకాకుండా మండల పరిధిలో ఉన్న చెరువులు, ప్రాజెక్టులు అన్ని పూర్తి స్థాయిలో నిండుట వల్ల రైతులు, ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ ఇంజనీర్ల "పంచాయతీ "సమావేశం

హైదరాబాద్ 28 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి: రసా బాసగా పంచాయతీ ఇంజనీర్ల సమావేశం. ప్రమోషన్ల విషయం లో వాడి వేడిగా సాగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం. ఎర్రమంజిల్ కాలనీ లోని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్- ఇన్-చీఫ్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో తెలంగాణ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆదివారం ఉదయం జరుగింది. తెలంగాణ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం అధ్యక్షుడు దగ్గుల సూర్య ప్రకాష్ ఆద్వర్యంలో జరిగినది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్షులు కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. కరోనా మూలంగా సభ్యత్వ రుసుము మరియు అడ్వర్టైజ్మెంట్ రుసుము వసూలు విషయంలో జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు చొరవ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పదోన్నతుల విషయం లో సభ్యులు మూకుమ్మడిగా అసోసియేషన్ బాడీ ని నిలదీశారు. పెండింగ్ లో ఉన్న ప్రమోషన్ల విషయం లో ప్రధాన కార్యదర్శి వివరించే ప్రయత్నం చేయగా పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. చేవెళ్ల జిల్లా అధ్యక్షుడు అడ్డు పడుతూ అందరీ ఆమోదం తో ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమాల ప్రకారం ప్రమోషన్లు జరగాలని అందరికీ న్యాయం జరిగేలా అసోసియేషన్ చొరవ తీసుకోవాలని నల్లగొండ రీజియన్ సెక్రటరీ 'కొరమోని బాలచందర్' సూచించారు. దీనికి సభ్యులు అందరూ ముక్తకంఠంతో ఆమోదం తెలిపారు. 2018 సంవత్సరం లో ఎన్నికల్లో గెలుపొందిన ప్రస్తుత అసోసియేషన్ బాడీ కాల పరిమితి ఈ నెలతో తీరి పోతుందని పలువురు అభిప్రాయపడ్డారు. పంచాయతీ రాజ్ ఇంజనీర్స్అసోసియేషన్ ఎన్నికలు వెంటనే జరపాలని పలువురు సభ్యులు ఏక గ్రీవంగా డిమాండ్ చేశారు. అసోసియేషన్ అనేది అందరి ఉద్యోగుల సంక్షేమం కోసం అనే చిన్న విషయాన్ని మరిచి ఒక జోన్ వారికి వత్తాసు పలుకుతూ అసోసియేషన్ ఎన్నికైన మొదట్లోనే అసోసియేషన్ లెటర్ ప్యాడ్ పైన మంత్రులకు వినతి పత్రం సమర్పించడం సబబు కాదని పలువురి సభ్యుల ఆరోపణలను ఎదుర్కొన్నారు. కరోనా పేరుతో రెండు సంవత్సరాల కాలపరిమితిని కాలయాపన చేశారని ఎలాంటి హామీలను నెరవేర్చలేదనే పలు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం అని సభ్యులను పిలిపించి గత శాసన మండలి ఎన్నికల ప్రచార సభలో మంత్రులకు ప్రతిపాదనలు సమర్పించి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం పూర్తి అయ్యిందనిపించారనే అభియోగం...గత రెండు సంవత్సరాల కు సంబంధించిన సభ్యత్వ రుసుము డిసెంబర్ నెల 5 వ తేదీ వరకు వసూలు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు తెలపడంతో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వల్లమల్ల రఘుపతి ఇంత తక్కువ సమయంలో సభ్యత్వ రుసుము వసూలు చేయడం కష్టం అని అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రమోషన్ల విషయం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివరణను చేవెళ్ల జిల్లా అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి తప్పు పట్టారు. ప్రమోషన్ల కొరకు అసోసియేషన్ తీసుకున్న చొరవ చేసిన ప్రయత్నాలను ఒక్కొక్కటి చొప్పున అన్ని విషయాలను కూలంకషంగా సభ్యుల దృష్టికి వెంట వెంటనే తీసుకొని రావాల్సి ఉంటుందని డిమాండ్ చేశారు. తిరిగి అతి త్వరలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలనే తీర్మానం తో సమావేశం ముగిసింది.




## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 131 వ వర్ధంతి

మంచిర్యాల బ్యూరో, నవంబర్28, ప్రజాపాలన : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని చార్వాక హాస్పటల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జ్యోతిరావు పూలే 131వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. జనం నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు ఆయన పోరాట స్పూర్తి ప్రదాత అని కొనియాడారు. 1827 సంవత్సరంలో ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన పూలే . సదాశివ బిలాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, థామస్ రచన మానవహక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపిందని పేర్కొన్నారు. . కులం, వర్గం, ప్రాంతం, లింగం కారణమని భావించి, తన భార్య సావిత్రి ని బడికి పంపడు ఆయన. దేశంలోనే మొట్ట మొదటిగా వితంతువులకు, అనాధ శిష్యులకు, మహిళలకు, శ్రామిక ప్రజల కోసం రాత్రి బడిని స్థాపించారని గుర్తుచేసు కున్నారు. ఎక్కడ అన్యాయం, వివక్షత చోటుచేసుకుంటే అక్కడ పోరాటం నడిపారని. అనగారిన వర్గాల కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహ లకు విశేషకృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొజ్జ బిక్షమయ్య , గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు రవికుమార్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కనికరపు అశోకు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి, సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మీడిపల్లి రాజ్ కుమార్, మధ్యాహ్న భోజనం జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, మత్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బోడంకి చందు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అశోక్,ప్రకాష్, దేవదాస్, రాజన్న, అంజన్న, గోవర్ధన్,రాజు, బాపన్న,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేదు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## కుల,మతాలకు అతీతంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన ఆర్కె రెస్క్యూ టీం: దెందుకూరు గ్రామస్తులు




మధిర నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి : మధిరమండలం పరిధిలోని దెందుకూరు గ్రామంమధిరలోమానవ సేవే మాధవ సేవ అంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్కెరెస్క్యూ టీం. కులాలకు మతాలకు అతీతంగా ఒకవృద్ధఅనాధమహిళలకుఒకహిందూ. ఒకముస్లిం.ఒక క్రిస్టియన్ .ఆర్కె రెస్క్యూ టీం. ఆ నలుగురు కలిసి అంతిమ సంస్కారం నిర్వహించిన ఘటన మదిరలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి దెందుకూరు గ్రామానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్న ఒక ఒంటరి మహిళ.. వెంకట్రావమ్మ. నా అన్న వారు లేక వీధుల వెంబడి ఎవరైనా పెడితే తిని లేదా పస్తులతో జీవనం కొనసాగించేది.. ఆమెకు ఆదరువు గా ఉంటూ అన్నీ తానే చూసుకు ఉంటున్న హుస్సేన్ అనే దెందుకూరు గ్రామస్తుడు. ఆమె పరిస్థితి బాగోలేక కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతున్నతనను ఆలనా పాలనా చూసుకుంటూ ఉండేవాడు. వయసు పైబడటం తో అనారోగ్య పరిస్థితుల వల్ల ఈరోజు ఆ వృద్ధురాలు మరణించింది. గ్రామస్తుల సమాచారంతో విషయం తెలుసుకున్న ఆర్కె రెస్క్యూ టీం. పరిస్థితి గమనించి అంత్యక్రియలకు ఏర్పాటు చేసింది. అదే సమయంలో గ్రామస్తులు మరియు దెందుకూరు సర్పంచ్ కోట విజయశాంతి కృష్ణగారు గ్రామస్తుల మరియు హుస్సేన్ దోర్నాల కృష్ణ సహకారంతో.. అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా అందరూ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మానవ సేవే మాధవ సేవ అంటూ ప్రతి ఒక్కరు మానవత్వానికి ప్రతిరూపంగా వృద్ధురాలి అంత్యక్రియలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా దెందుకూరు గ్రామస్తులు పలువురు ఆర్కె రెస్క్యూ టీం చైర్మన్ దోర్నాల రామకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు.

# జ్యోతిరావు పూలే 131 వర్ధంతి వేడుకలు




బాలాపూర్:నవంబర్28,ప్రజాపాలన (ప్రతినిధి) స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని భాహుగుణ నాయక్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ శ్రీ హిల్స్ కాలనీ లోని పార్కుస్థలం దగ్గర మహనీయుని జ్యోతిరావు పూలే 131 వ వర్ధంతినీ పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో భుహుగుణ నాయక్ మాట్లాడుతూ.... సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడైన జ్యోతిరావు పూలే, స్త్రీల కు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, జగన్ చారి, బాల నారాయణ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామ సర్పంచ్ కు సన్మానం



కొడిమ్యాల, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో మండల సర్పంచులఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణ రావు ను ఘనంగా సన్మానించడం జరిగింది. మైసూర్ లో జరిగిన జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేట గ్రామ సర్పంచ్ కృష్ణా రావు ఎంపిక కావడంపట్ల సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు కాయిత ఆనందం, ఉపాధ్యక్షులు బండి నర్సయ్య, నాయిని అంజయ్య నాయిని అర్జున్ ,కాయిత రాజు శేఖర్ హరీష్, రాకేష్ ,ప్రదీప్ ప్రశాంత్ ,యుగేందర్, నరేష్ ప్రమోద్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా షాబాద్ మండల కేంద్రంలో మరియు నాగర్ గూడలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి




హైదరాబాద్ 28 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి: మహాత్మా జ్యోతిరావు పూలే 131వ వర్థంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలవమాలలు వేసి నివాళు లర్పించారు. తమ జీవితాలను త్యాగం చేసిన ఇలాంటి మహనీయుల ఆశయాల సాధనకై కృషి చేస్తామని ప్రతినభూనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార ప్రతినిధి పామేన భీం భరత్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు బర్ల యాదయ్య తొంట రాంచందర్ షాబాద్ యంపిటిసి అశోక్, కలిల్ పాషా, సత్యనారాయణ మాజీ సర్పంచ్ నర్సింహులు న్యాయవాది, పూలే అంబేద్కర్ సంఘాల నాయకులు, ఆంజనేయులు బండి ప్రభాకర్ జంగయ్య భేగరి మహేష్ మల్కి నర్సింలు చెవిటి దయాకర్ బండి ప్రశాంత్ ప్రవీణ్ జైపాల్ నరేందర్ రాంచెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎసి హెడ్మాస్టర్ల సమస్యలు పరిష్కరించాలి




జగిత్యాల, నవంబర్, 28 ( ప్రజాపాలన ప్రతినిధి): పాఠశాల నిర్వహణ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎఫ్ ఎసి హెడ్మాస్టర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టియుటిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బైరం హరి కిరణ్ , మచ్చ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఎస్ టియు భవన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో 176 పిజిహెచ్ఎం పోస్టులకు గాను 99 మంది సీనియర్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ లు ఎఫ్ఎసి హెచ్ఎం గా అదనపు బాధ్యతలు నిర్వర్తించటం వల్ల విద్యార్థులు సబ్జెక్ట్ కి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటు సబ్జెక్ట్ బోధన, ఇటు గంటకో రిపోర్ట్ లు పంపడం, ఎండిఎం నిర్వహణకు బాధ్యులను చేయడం, పాఠశాల నిర్వహణ అదనపు బాధ్యతల వల్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. చాలా చోట్ల సీనియర్ స్కూల్ అసిస్టెంట్ లు గెజిటెడ్ కాకున్నా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తించడం వల్ల జీతభత్యాల చెల్లింపులు, సర్వీసు మ్యాటర్ లు, వారి పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలతో తీవ్ర మానసిక పని వొత్తిడి కి గురవుతున్నారన్నారు. ఎఫ్ఎసి లు ఉన్నచోట వెంటనే సబ్జెక్ట్ విద్యావాలంటీర్ను, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ని నియమించాలన్నారు. ఎఫ్ఎసి అలవెన్స్ కింద హెచ్ఎం లకు నెల నెలా 5 వేల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. స్వచ్ఛ కార్మికులు స్కావేంజర్ లేకపోవడంతో కొన్ని చోట్ల హెచ్ఎం లు జేబులోంచి జీతం ఇచ్చి స్థానికంగా ఒకరిని నియమించుకొని పాఠశాల నిర్వహణ చేయాల్సి వస్తోందని వాపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, వెంకటేష్, సలీం, కృష్ణ, రాజేశ్వర్, విష్ణు, లక్ష్మారెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు..

## నూతన ఓటర్లు నమోదు కార్యక్రమం



బోనకల్ నవంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి 1 2022 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటర్ నమోదుకి దరఖాస్తు చేయడానికి భారత ఎన్నికల సంఘం ప్రత్యేక షెడ్యూల్ విడుదల చేసింది. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద బూత్ లెవల్ అధికారి (బి ఎల్ ఓ ) నవంబర్ 27 28 తేదీల్లో మీకు అందుబాటులో ఉంటారు. అక్కడే ఫారం-6 నింపి, ఒక కలర్ ఫోటో, మీ %బూాజ% మెమో జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వగలరు. ఎవరైనా మరణించినచో లేదా గ్రామంలో నివాసం లేనిచో ఓటరు జాబితా నుండి తొలగించుటకు అక్కడే ఫారం 7 నింపి ఇవ్వగలరు. ఫారం నంబర్- 8 ద్వారా ఇంటి పేరు , ఓటరు పేరు , లింగం, వయస్సు, చిరునామా, ఫోటో ఇతర వివరాలు సవరణ చేసుకోవచ్చు. ఫారం నంబర్ 8-%ూ% ద్వారా 18- నియోజకవర్గ లోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రానికి మీ ఓటరు గుర్తింపు ను బదిలీ చేసుకోవచ్చు. ఈ పద్ధతిలో వీలుకానివారు ఆన్లైన్లో కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలియజేయడం జరిగింది. ఈ ఓటరు నమోదు మరియు సవరణలకు చివరి తేదీ 30-11-2021 వరకు గలదు. కావున ఓటరు నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం తెలపడం జరిగింది.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా లోకం

చిన్నాన్న ఆ రాత్రికి ఇంటికోడిని కోసాడు. మక్కలు, అనుములతో గుడాలు చేసింది చిన్నమ్మ.

వాడకం కల్లుబింకితోపాటు మరో కల్లుబింకి తెప్పించాడు చిన్నాన్న. పూరీలు చేసింది చిన్నమ్మ.

తాత వచ్చిండు. పెద్దన్న వచ్చిండు . కోడికూర కల్లు గుడాలు" అంటూ తమ్ముల్ల కేరింతలు కొట్టారు.

**చిన్నమ్మ:**

వెంకటాపురం చిన్నాన్న, చిన్నమ్మల ఇల్లు మాకు ఒక అతిథి గృహంలాగా వుండేది. అమ్మ మీద అలిగితే 16 కిలోమీటర్లు కాలినడక చిన్నమ్మ ఇంటికే వెళ్లే వాళ్లం. చిన్నాన్న కూడా సాహితీ ప్రియుడు. ఆయన వద్ద కూడా కొన్ని పుస్తకాలు వుండేవి. శరత్ బాబు రాసిన 'చరిత్ర హీనులు' నవల అక్కడే చదివాను. దీని ప్రసక్తి మరోసారి వివరిస్తాను. మా మేనమామ పెట్టే కష్టాలకు మా చిన్నాన్న, చిన్నమ్మల అండ పెద్ద ఊరటగా వుండేది. చిన్నమ్మలు, చిన్నానలు జీవితమంతా అనేక విధాలుగా సహకరిస్తూ వచ్చారు. వారి ఆసరా లేకపోయి వుంటే జీవితం ఎలా ఉండేదో. నా జీవితం కూడా మా అన్న జీవితంలా అయితుండేదేమో.

జగిత్యాల, కోరుట్ల దారిలో మోహనరావుపేటపల్లె దాటిన తరువాత కొంతదూరం లోపలికి వెంకటాపురం వుంటుంది. మేనసంబంధంగా చిన్నమ్మను వెంకటాపురంకు ఇచ్చారు. ద్యావనపల్లి చిన్నగంగారాం చిన్నాన్న వాళ్లు ముగ్గురు అన్నదమ్ములు. అందరూ కొంతకాలం బట్టలు నేసిన తరువాత బొంబాయికి వెళ్లి బట్టల మిల్లులో పనిచేశారు. ఆ తరువాత ఇంటిదారి పట్టారు. నడిపాయన ఊర్లో కిరాణా షాపు పెట్టుకున్నాడు. పెద్దాయన చిన్న చిన్న రాజకీయాలు, కాంట్రాక్టులు చేస్తుండే వాడు. పిల్లలను బాగా చదివించుకున్నాడు. పంపకాల్లో పెద్ద వారికి పడమటి వైపు ఇల్లు కేటాయిస్తారు. కానీ పడమటి దిక్కు ఇల్లు బాగాలేదని సాంప్రదాయాన్ని వ్యతిరేకించి తూర్పు దిక్కు మంచి ఇల్లు భాగం తీసుకున్నాడు. దాంతో చిన్నాన్నకు, వాళ్ల అన్నకు కొట్లాటలయ్యాయి. ఇద్దరికీ దశాబ్దాల పాటు మాటలు లేకుండా పోయాయి.

చిన్నాన్న బొంబాయిలో పని చేస్తున్నప్పుడు ఒక మిత్రుడు తోడయ్యాడు. ఇద్దరు ఆర్ఎంపి సర్టిఫికెట్లు సాధించుకున్నారు. జగిత్యాలలో దావఖాన పెట్టాలని అనుకున్నారు. మా ఇంటికి దగ్గరలోని బోగ హనుమాండ్లు నారాయణ ఇంట్లో క్లినిక్ ఓపెన్ చేశారు. మా చిన్నాన్న అన్ని పనులు చేస్తుంటే అతని మిత్రుడు డాక్టర్‌గా మాత్రమే పనిచేశాడు. కొంతకాలానికి మా చిన్నాన్నను కాంపౌండర్ అని తాను డాక్టర్‌నని చెప్పుకోవడం ప్రారంభించాడు. చిన్నాన్న చాలా బాధపడిపోయాడు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలి: మున్సిపల్ కౌన్సిలర్ మడవెని నరేష్




కోరుట్ల, నవంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళి లు అర్పించిన కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ మదవెని నరేష్. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ సమాజంలోని కులవరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు . జ్యోతిరావు పూలే ఆలోచన విధానానికి, ఆశయాలకు అనుకులగుణంగా కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి వుండి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 131వ వర్ధంతి వేడుకలు



కాగజనగర్, నవంబర్ 28, ప్రజా పాలన ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మనేపల్లి మండలం డబ్బా బరెగుడ గ్రామంలో మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పితామహుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 131 వర్ధంతి సందర్భంగా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. గ్రామస్తులందరూ కలిసి ఆరాధ్యదైవమైన మహాత్మ జ్యోతిబాపూలే కు గ్రామస్తులందరూ ఘన నివాళులు అర్పించరు మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నికొడే బాపురవు మాట్లాడుతూ మహనీయుల బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. పూణేనగరంలో పుట్టినటువంటి మహానుభావుడు పితామహుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే 131 వర్ధంతి సందర్భంగా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు.గ్రామస్తులందరూ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల ఆరాధ్యదైవమైన మహాత్మ జ్యోతిబాపూలే కి ఘన నివాళులు అర్పించడం జరిగింది అని అన్నారు మహనీయుల బాట ను ప్రతి ఒక్కరూ నడవాలని వారి అడుగుజాడల్లో ముందు తరం ముందడుగు అవుతున్న సందర్భంగా వాళ్ళ యొక్క ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి పూలే వర్ధంతిని అధికారికంగా ఉద్యోగపరంగా సామాజికంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ తాకితే బాపు రావు మండల యూత్ ప్రధాన కార్యదర్శి నికొడే సందీప్ గ్రామ యూత్ అధ్యక్షుడు వాడాయి గణపతి కుల పెద్దలు మార్లే శ్రీనివాస్ శంకర్ వడెయ్ శ్రీనివాస్ మాలి సంక్షేమ సంఘం సభ్యులు గ్రామస్థులు యువకులు సైతం మరియు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉత్తమ ఎన్.సి.సి. అధికారి అవార్డు అందుకున్న దూడల వెంకటేశ్




యాదాద్రి–భువనగిరి జిల్లా 28 నవంబర్ ప్రజాపాలన ప్రతినిధి: వరుసగా నాలుగో సారి ఉత్తమ ఎన్.సి.సి.అధికారిగా దూడల వెంకటేశ్ ఎన్నిక. 73 వ ఎన్.సి.సి. దినోత్సవాన్ని పురస్కరించుకొని పదవ తెలంగాణ ఎన్.సి.సి. బెటాలియన్ వరంగల్ లో ఘనంగా నిర్వహించారు. 73 వ దినోత్సవం సందర్భంగా జరిగిన ఎన్.సి.సి. కార్యక్రమంలో ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.సి.సి. అధికారి దూడల వెంకటేష్ ఉత్తమ ఎన్.సి.సి. అధికారిగా ఎన్నిక అయినట్లు అధికారులు తెలిపారు. వరంగల్ బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ శశాంక్ సరోదే చేతుల మీదుగా దూడల వెంకటేశ్ అవార్డు అందుకున్నారు. ఇలా ఉత్తమ ఎన్.సి.సి. అధికారి అవార్డును వరుసగా నాలుగో సారి దూడల వెంకటేశ్ అందుకోవడం విశేషం. అదేవిధంగా ఉత్తమ కాడేట్ గా ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని పశ్చిమట్ల అఖిల కూడా అవార్డును కమాండింగ్ అధికారి చేతుల మీదుగా అందుకున్నారు. బెస్ట్ కాడేట్ అవార్డు ఆలేరు కు రావడం వరుసగా ఐదో సారి. ఉత్తమ ఎన్.సి.సి. అధికారి అవార్డును వరుసగా నాలుగో సారి ఆలేరు ప్రాంత నివాసితులు దూడల వెంకటేశ్ అందుకోవడం తాల్క ట్రస్టు (భరత్ కుమార్ మెమోరియల్ సొసైటీ) సభ్యులు చరవాణి ద్వారా అభినందనలు తెలియజేశారు.తదుపరి ఈ అవార్డు పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నారాయణ మరియు ఉపాధ్యాయ బృందం శేఖర్, మంద సోమరాజు, హరినాథ్ రెడ్డి, యోగేశ్వరరావు, సాంబశివ, కాజా అలీ, నవీన్ కుమార్, మురళి, రవి, సత్యనారాయణ, వేణు, శ్యామ సుందరి, విజయలక్ష్మి, కవిత, స్వర్ణలత, లక్ష్మమ్మ, మీరా తదితరులు అవార్డు గ్రహీత లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారులు సుబేదార్ మణికందన్ హవల్దార్ శ్రీనివాసులు భరత్ కుమార్, సందీప్ జాదవ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వైశ్య సంఘం ఆధ్వర్యంలో గోపూజ, అయ్యప్ప పడిపూజ



మంచిర్యాల బ్యూరో, నవంబర్ 28, ప్రజాపాలన: మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవీ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కాలేజీ రోడ్లోని వైశ్య సంఘం స్థలంలో గోమాత పూజాకార్యక్రమంతో పాటు మహారుద్రాభిషేకం, అయ్యప్ప స్వామి పడిపూజ మహెూత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కాలేజీ రోడ్లో గల వైశ్య సంఘానికి చెందిన స్థలంలో రంగరంగ వైభవంగా ఉదయం గోపూజను నిర్వహించి మహారుద్రాభిషేకంతో పాటు అయ్యప్పస్వామి పడిపూజను విశ్వనాథ ఆలయ అర్చకులు సంఘనభట్ల నరహరి శర్మ నిర్వహించారు. అనంతరం కార్తికమానం కావడంతో ఉసిరిచెట్టు కింద తీర్థప్రసాద కార్యక్రమం, అన్న ప్రసాదంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు దొంతుల ముఖేష్, కార్యదర్శి అంచూరి నగేష్, కోశాధికారి ముస్త్యాల శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు కంభంపాటి కమలాకర్, కార్యదర్శి తనుకు శ్రీనివాస్, కోశాధికారి పడకంటి ప్రవీణ్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ముక్తా శ్రీనివాస్, వైశ్య సంఘం నాయకులు చిలువేరు వైకుంఠం, చిలువేరు. శ్రీనివాస్ , సిరిపురం రాజేష్, కొత్త రాజేశం , గంప చంద్రశేఖర్, గుండా విజయ్ కుమార్ , ఎర్రం వెంకటేష్ , అక్కెనపెల్లి రవీందర్ , గోలి రాము , పుల్లూరి బాలమోహన్ తో పాటు మాజీ అధ్యక్షులు, వైశ్య సంఘం ప్రముఖుల, పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

## ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి ఎమ్మెల్సీ కొండబాల




మధిర నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలం ఆత్కూర్ మామిడితోట లో జరిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కళాకారుల వన సామారాధన కార్యక్రమం లో ముందుగాడిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినంలి పురస్కరించుకొని వారం రోజులు పాటు వివిధ జన సమూహం లో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన నిమిత్తం ఆరోగ్య శాఖ లో పని చేసే మధిర ఆశ మిత్ర జానపధ కళాకారుడు లంకా కొండయ్య ఏర్పాటు చేసిన స్టాప్ ఎయిడ్స్ చిత్ర పటాన్ని మధిర రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన మాజీ ఎంఎల్ఏ రాష్ట్ర విత్తనఅభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ కొండబాల కోటేశ్వరరావు మల్లాది సేవా సమితి అధ్యక్షులు శ్రీ మల్లాది వాసు శ్రీ సీతా రామాంజనేయ కళా నాట్య మండలి అధ్యక్షులు శ్రీ గడ్డం సుబ్బారావు రామ భక్త సీతయ్య కళా పరిషత్ సెక్రటరీ బాబ్ల లంకా కొండయ్య చేతులు మీదగా ఆవిష్కరణ చేసి కర పత్రాలు విడుదల చేసి నారు. ఈ కర పత్రాలు అవగాహనా ప్రచారం నిమిత్తం కి%శీ%డ్లీ %ఎఱఅఎత్రీఎ% స్వచ్ఛంద్ సంస్థ నిర్వహకులు వి అనూష రెడ్డి కృష్ణా రెడ్డి దంపతులు ముద్రించి ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో వివధా ప్రాంతాలు నుండీ వచ్చిన కళా కారులు సామాజిక సేవకులు పారు పల్లి సురేష్, కురిచేటి సత్యనారాయణ సిలివేరు శాంతయ్య, డా. నిభానుపూడి సుబ్బరాజు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.అదే విధంగా ఈ రోజు ఉదయం స్థానిక టీవిఎం హై స్కూల్ నందు మార్నింగ్ వాక్ లో భాగంగా టీవిఎం వాకర్స్ క్లబ్ సభ్యులకు అవగాహన నిమిత్తం హెచ్ఐవి.



## రాయపట్నం లో టిడిపి కార్యకర్త కు పరామర్శ

మధిర నవంబర్ ప్రజా పాలన ప్రతినిధి తేదీ28మధిర మండలం రాయపట్నం గ్రామంలోవ వట్టివేలతేదీవట్టివేల జాలమ్మ సంస్మరణ సభలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు నేడు రాయపట్నం గ్రామంలో వట్టివేల జాలమ్మ సంస్మరణ సభలో మధిర మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించడం జరిగింది టిడిపి నాయకులుఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ వారి కుటుంబానికి అన్న దండాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా వాసిరెడ్డి రామనాథం మధిర మండల తెలుగుదేశం అద్యక్షులు,రాయపట్నం ఉపసర్పంచ్ మార్నిడి పుల్లారావు తదితరులు పాల్గొనడం జరిగింది,ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమప్రగాఢ సానుబూతుని తెలియజేస్తున్నట్లు,మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు మార్నిడి పుల్లారావు పేర్కొనడం జరిగింది.

## జమలాపురం ఆలయ అర్చకులు హార్ట్ స్ట్రోక్ తో ఆకస్మిక మృతి



ఎర్రుపాలెం , 27. ప్రజా పాలన ప్రతినిధి జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకులు గా పనిచేస్తున్న ఉప్పలప్రభాకర శాస్త్రి శుక్రవారం గుండెనొప్పితో ఆకస్మికంగా మృతి చెందారు. మధ్యాహ్నం ఛాతిలో నొప్పి రావడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలిస్తుండగా మార్గమధ్యంలో మైలవరం వద్ద మృతి చెందారు. ప్రభాకర శాస్త్రి మరణ వార్త తెలియగానే ఆలయ అర్చకులు, సిబ్బంది శోక సముద్రంలో మునిగిపోయారు. ఆలయ ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు, చైర్మన్ ఉప్పల కృష్ణమోహన్ శర్మ, మాజీ చైర్మన్ వెంకట జయదేవ శర్మ,ప్రభాకర శాస్త్రి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ప్రభాకర శాస్త్రి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనకు భార్య , ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినఅన్ని పార్టీ నాయకులు ప్రముఖులు తెలిపారు.

## సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ యలమధి వెంకయ్య 47వ వర్ధంతి



మధిర నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామం లో సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ యలమధి వెంకయ్య 47వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వారి స్మారక స్థూపాన్ని కి వెంకయ్య కుమారుడు రాము పూల దండ వేయగా జెండాను సిపిఐ సీనియర్ నాయకులు కనక పూడి గురవయ్య జెండా ఎగరవేశారు. వెంకయ్య గారి చిత్రపటానికి సిపిఐ మధిర మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు సహాయ కార్యదర్శి చావా మురళి కృష్ణ పూలదండ వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించినవారిలో రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు, మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామాంజనేయులు , మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి రంగు నాగ కృష్ణ ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ మండల నాయకులు %౦ఎ% కొండ మడపల్లి శాఖ నాయకులు గడిపూడి సీతయ్య మల్లవరపు గోపి కాసిన వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు ఓట్ల శ్రీనివాసరావు అప్పారావు తదితరులు నివాళులర్పించారు.

## రక్తదానం చెయ్యండి.. ప్రాణ దాతలు కండి: ఆర్టీసీ మేనేజర్



మధిర నవంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సజ్జనార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరియు జిల్లా రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 30వ తేదీన మధిర డిపో పరిధిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మధిర డిపో మేనేజర్ శ్రీ యస్.దేవదానం ఒక ప్రకటనలో తెలిపారు. మధిరఆర్టీసీడిపో నందు ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో ప్రజలు స్వచ్ఛంద రక్తదాతలు, ఆర్టీసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాలను జయప్రదం చేయాలని కోరారు.

## జనని సాంగ్ చూసిన ప్రతీసారి కన్నీళ్లు ఆగడం లేదు : హీరో నిఖిల్




జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ హీరోలుగా దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం "రౌద్రం రణం రుధిరం". బిగ్గెస్ట్ మల్టీ స్టారర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం జనవరి 7న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా నిన్న ఈ సినిమా నుంచి "జనని" అనే సాంగ్ విడుదలైన సంగతి తెలిసిందే. ప్రేక్షకుల నుంచి విశేష స్పందన దక్కించుకుంటున్న ఈ పాటపై తాజాగా యంగ్ హీరో నిఖిల్ ట్విట్టర్ వేదికగా స్పందించాడు. దేశభక్తిని చాటే విధంగా రూపొందిన జనని పాట తనకు ఎంతగానో నచ్చిందని, ఈ పాటను నేను ఇప్పటివరకు 20 సార్లు చూశానని, చూసిన ప్రతీసారి నాకు కన్నీళ్లు ఆగడం లేదని ట్వీట్ చేశారు. అంతేకాదు దేశం మొత్తాన్ని ఎమోషనల్‌గా దగ్గరచేసే చిత్రం ఇదని, కీరవాణి, రాజమౌళి.. మీరు మరోసారి మమ్మల్ని గర్వపడేలా చేశారని అన్నారు. ఇకపోతే ఈ సినిమాకు దేశ వ్యాప్తంగా పన్ను మినహాయింపును ఇవ్వాలని నిఖిల్ ప్రభుత్వాన్ని కోరాడు.

## లాస్ వేగాస్ నుంచి హలో చెప్తున్న "లైగర్" టీం.!



టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా బాలీవుడ్ హాట్ బ్యూటీ పాండే హీరోయిన్ గా డాషింగ్ దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ ఇండియన్ నుంచి వరల్డ్ లెవెల్ ఇంపాక్ట్ ఉన్న చిత్రం "లైగర్". బాక్సింగ్ సెన్సేషన్ మైక్ టైసన్ రాకతో ఆ లెవెల్ కి వెళ్ళింది. ఇక ఇదిలా ఉండగా ఇప్పుడు శరవేగంగా ఈ చిత్రం షూటింగ్ ని జరుపుకుంటుంది. అయితే ఇప్పుడు లాస్ వేగాస్ లో చిత్ర యూనిట్ ఉన్న సంగతి తెలిసిందే. అక్కడ నుంచి నిర్మాత ఛార్మి, రౌడీ హీరో విజయ్, దర్శకుడు పూరి జగన్నాథ్ మరియు హీరోయిన్ అనన్య లు హలో చెప్తున్నట్టుగా ఒక ఫోటో షేర్ చేసుకున్నారు. మరి ఇప్పుడు ఇదే వైరల్ అవుతుంది. అక్కడ కీలక సన్నివేశాల నిమిత్తం వారు వెళ్లారు. ఇది ముగించి వచ్చే పనిలో కూడా ఉన్నారు. ఇక ఈ భారీ సినిమా అన్ని పనులు ముగించుకొని త్వరలోనే ఓ రిలీజ్ డేట్ ని తెచ్చుకోనుంది.

## తమిళ మీడియాకు రాజమౌళి క్షమాపణలు



స్టార్ డైరెక్టర్ రాజమౌళి ఆర్ఆర్ఆర్ పాన్ ఇండియా కేటగిరీలో పలు భాషల్లో రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా తెరపైకి రానుంది. ఈ పీరియడ్ మల్టీ స్టారర్ యాక్షన్ డ్రామా జనవరి 7న విడుదలవుతోంది. ఇప్పటికే ప్రచారంలో వేగం పెంచిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆంథమ్ జనని విడుదల కాగా.. దానికి మంచి స్పందన దక్కింది. రాజమౌళి- చిత్ర నిర్మాత డివివి దానయ్య - ఆర్.ఆర్.ఆర్ తమిళ వెర్షన్ ను సమర్పిస్తున్న బ్యానర్ లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు చెన్నైలో జరిగిన జనని తమిళ వెర్షన్ ఉయిరే% లాంచ్ ఈవెంట్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి మాట్లాడుతూ.. గత 3 సంవత్సరాలుగా తమతో ఇంటరాక్ట్ కానందుకు తమిళ సినీ మీడియా సోదరులకు మొదట క్షమాపణలు చెప్పారు. జనవరిలో సినిమా విడుదలకు ముందు జరిగే గ్రాండ్ ప్రమోషనల్ ఈవెంట్ లో తప్పకుండా వారితో సంభాషిస్తానని రాజమౌళి హామీ ఇచ్చారు. బాహుబలి ఫ్రాంఛైజీ చిత్రాలతో దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి పేరు తమిళ నాటా మార్మోగింది. శంకర్ కి ధీటైన దర్శకుడిగా సత్తా చాటిన రాజమౌళికి తమిళనాడులో ప్రత్యేక గౌరవం ఉంది. ఆయన నుంచి వచ్చే ఏ సినిమాకి అయినా అక్కడ క్యూరియాసిటీ అంతే ఇదిగా ఉంటుంది. అందుకు తగ్గట్టే ఆర్.ఆర్.ఆర్ తమిళ హక్కుల కోసం లైకా సంస్థ భారీ మొత్తానికి డీల్ కుదుర్చుకుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## పాడుతా తీయగా... కాస్త బాధగా... ?

పాడుతా తీయగా. ఇది అమరగాయకుడు ఘంటశాల మూగమనసులు మూవీ కోసం పాడిన పాట. ఆత్రేయ రచన మామ మహదేవన్ మ్యూజిక్ అక్కినేని వారి అభినయం సావిత్రి అందమైన రూపం ఈ పాట వెనక నేపథ్యం. ఆ పాట పల్లవిలోని రెండు పదాలను పట్టుకుని పెట్టుకుని పాతికేళ్ల పాటు మరో అమరగాయకుడు బాలు సుదీర్ఘ ప్రయాణం చేశారు. పాడుతా తీయగా అంటే తరువాత జనరేషన్స్ కి బాలూయే కళ్ల ముందు కనిపించారు. ఒక టీవీ చానల్ వచ్చిన ఈ సంగీత కార్యక్రమంగా ఎంతటి ఆదరణ పొందిందో చెప్పనలవి కాదు. పాడుతా తీయగా ఎంతో మంది కొత్త గాయకులను త్చెంది. ఎన్నో గొంతులకు ఊపిరిపోసింది. దాని వెనకాల ఉన్న ఒకే ఒక శక్తి ఎస్పీ బాలు. బాలు సినీ నేపథ్య గాయక జీవితం మరో దశకు చేరుకున్న క్రమంలో వచ్చిన ఈ అవకాశాన్ని ఆయన చక్కగా సద్వినియోగం చేసుకున్నారు. ఆయన తన అనుభవాలను అనుభూతులను ఏకం చేసి మరీ ప్రాణం పోశారు. పాడుతా తీయగా అంటే కేవలం ఔత్సాహిక గాయనీగాయకులు పాడిన పాటలే కాదు బాలు చెప్పే వ్యాఖ్యానం. ఆయన ఇచ్చే సూచనలు చెప్పే మెలకువలు. అన్నింటికీ మించి ఆ పాట వెనకాల ఉన్న వ్యధలు కథలు తెర ముందుకు రాని ఎన్నో సంగతులు సంగీత విశేషాలు ఇలా ఒక పాట ప్రాణం పోసుకుని ఎలా చిరంజీవి అయింది. దాని వెనకాల ఎంతటి కఠోర శ్రమ ఉంది ఇవన్నీ బాలు గుదిగుచ్చి చెబుతూంటే వినేవారికి చెవులే తప్ప మరేమీ పనిచేయవంటే ఒట్టు. బాలు అంటే నడిచే గ్రంథాలయం. ఆయన యాభై అయిదేళ్ల సినీ జీవితాన్ని మొత్తం జనం ముందు పెట్టి అలనాటి వూసులు విశేషాలూ చెబుతూంటే ఎంతటి మధురంగా ఉంటుందో కదా మరి. అందుకే పాడుతా తీయగాకు పోటీగా ఎన్ని సంగీత కార్యక్రమాలు వచ్చినా దాని విలువ దానికే ఉంది. అక్కడ ఉన్నది ఎస్పీ బాలు. అదే దాని ప్రత్యేకత. ఇపుడు పాడుతా తీయగా మళ్లీ ప్రసారం కాబోతోంది. దాదాపుగా ఏడాదిన్నర తరువాత మళ్లీ మొదలవుతోంది. గత ఏడాది కరోనాతో బాలు కళ్ళు మూశాక ఇక ఉండదు అనుకున్న కార్యక్రమాన్ని ఇపుడు ఆయన తనయుడు ఎస్పీ చరణ్ నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. దీని మీద చరణ్ మాట్లాడుతూ ఇది తనకు పెద్ద బాధ్యత అన్నారు. తన తల్లి సహా అందరూ నచ్చచెప్పి ఒప్పిస్తే ఒక పవిత్ర బాధ్యతగా స్వీకరిస్తున్నాను అన్నారు. నిజమే. ఎస్పీ బాలు ఒక మేరు పర్వతం. ఆయన స్థానాన్ని భర్తీ చేయడం కష్టం. అయితే అక్కడ బాలు కొడుకు ఉంటే కొంతలో కొంత జనాలు సహకరించి ఆదరించే అవకాశాలు ఉంటాయి. మొత్తానికి డిసెంబర్ 5 నుంచి మొదలయ్యే పాడుతా తీయగా అలరించడం ఖాయం. గాయనీగాయకుల మధుర గీతాలు ఉంటాయి. అన్నీ ముచ్చట్లూ ఉంటాయి. కానీ కేవలం బాలూకే సొంతమైన వ్యాఖ్యానం అలనాటి ఊసులు ఆయన మార్క్ చమక్కులు మాత్రం ప్రతీ ఒక్కరు మిస్ అవడం ఖాయం. అందుకే పాడుతా తీయగా అంటూనే కాస్త బాధగా అనుకోవాల్సి వస్తోంది.

## హృదయాన్ని టచ్ చేసిన గమనం సాంగ్

శ్రీయ ప్రధానపాత్రలో నటించిన సినిమా గమనం. తొలి చిత్ర దర్శకురాలు సుజనారావు యూనిక్ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పట్టణీకరణ నేపథ్యం వానా కాలం తొలకరి జల్లుల నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కిందని దర్శకులు చెబుతున్నారు. నా సినిమాలో వానలు పాత్ర పోషించాయని నా చిన్ననాటి వర్షాకాల జ్ఞాపకాలకు ఈ ప్రాజెక్ట్ ను అంకితం చేస్తున్నాను అని తన తెలుగు చిత్రం గమనం గురించి చర్చిస్తూ దర్శకురాలు సుజనారావు అన్నారు. డిసెంబర్ 10 న థియేటర్లలో ఈ సినిమా విడుదల కానుంది. తాజాగా గమనం నుంచి సాంగ్ ఆఫ్ లైఫ్ పేరుతో లిరికల్ సాంగ్ ని విడుదల చేసారు. ఈ పాట ఆద్యంతం అద్భుతమైన గమకాలు శ్రావ్యమైన సంగీతం హృదయాల్ని టచ్ చేస్తోంది. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ పాట విడుదలైంది. కైలాష్ ఖేర్ గానం.. మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం ఎంతో అద్భుతంగా కుదిరాయనడంలో ఎలాంటి సందేహం లేదు. గమనంలో శ్రియ శరణ్- శివ కందుకూరి- ప్రియాంక జవాల్కర్- సుహాస్- చారుహాసన్ - నిత్యా మీనన్ (అతిథి పాత్రలో) తదితరులు నటించారు. వెంకీ పూషాడపు - రమేష్ కరుటూరితో కలిసి సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్ వి.ఎస్ నిర్మించిన ఈ సంకలన చిత్రం మూడు కథలలోని పాత్రలు కుండపోత వర్షం తరువాత వరదలను ఎలా ఎదుర్కోవాలో చెబుతుంది. హైదరాబాదులో లోతట్టు ప్రాంతాలలో వరదలు వార్షిక లక్షణంగా ఎలా మారాయి? అనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఈ లొకేషన్ లో సంబంధితంగా కనిపిస్తోంది. సుజనా జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రూపొందించిన చిత్రమిది. కొన్ని సంవత్సరాల క్రితం నేను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (%చీ×ఖీ%)లో చదువుతున్నప్పుడు మేము సమీపంలోని వాటర్ బాడీని సందర్శించి ఫోటోగ్రాఫ్ లు తీసుకునేవాళ్లం. తర్వాత




ఆ ప్రాంతాన్ని నిర్మాణ స్థలంగా మార్చడం గమనించాం. ప్రతి సంవత్సరం హైదరాబాద్ లేదా చెన్నైలో వరదలు వచ్చినప్పుడు పట్టణ అభివృద్ధి పేరుతో నీటి వనరులు ఆక్రమణకు గురవుతున్నందున అది మానవ నిర్మిత విపత్తు అని మనం అర్థం చేసుకోవాలి అని తెలిపారు. అదే నన్ను గమనం కథను రాసేలా చేసింది. జీవితం అనే వృత్తాన్ని సూచించడానికి ఇది శిశువు నుండి వృద్ధుల వరకు వివిధ వయస్సుల వ్యక్తులను ఎలా ప్రభావితం చేస్తుందో అన్వేషించాలనుకుంటున్నాను.. అని తెలిపారు.

## దర్శకుడు శ్రీను వైట్లకు పితృవియోగం.!



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి టాప్ దర్శకుల్లో కింగ్ ఆఫ్ ఎంటర్టైనింగ్ దర్శకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది దర్శకుడు శ్రీను వైట్ల అనే చెప్పాలి. తనదైన సినిమాలతో శ్రీను వైట్ల భారీ హిట్స్ ని తెలుగు ఆడియెన్స్ కి అందించారు. మరి ఇప్పుడు అలాంటి శ్రీను వైట్ల ఇంట విషాదం నెలకొంది. ఆదివారం తెల్లవారు జామున ఉదయం 4 గంటలకు ఆయన తండ్రి వైట్ల కృష్ణారావు (83) గారు తన తుది శ్వాస విడిచారు. తూర్పుగోదావరి జిల్లా కందులపాలెంలో నివసిస్తున్న ఆయన గత కొన్నిరోజుల నుంచి వయసుకి సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మరి ఈ కారణం చేతనే ఆయన ఈ తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. దీనితో శ్రీను వైట్ల కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మరి ఆయన పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని మా 123తెలుగు యూనిట్ ఆకాంక్షిస్తూ శ్రీను వైట్ల కుటుంబం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తుంది.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989